తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




మంగళవారం జనవరి 13, 2026 | సంపుటి :03 | సంచిక :193 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# చలానా పడిన వెంటనే..
## ఖాతా నుంచి చెల్లింపు జరగాలి: రేవంత్‌రెడ్డి



చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు.



హైదరాబాద్: చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. "వాహనంపై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలి" అని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్..
## పతంగి ఎగురవేసిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్రమోదీ సోమవారం అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న మోదీ.. అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీతీరంలో జరుగుతోన్న ఈ ఫెస్టివల్‌లో ఛాన్సలర్‌తో కలిసి కైట్ ఎగురవేశారు. ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో హనుమాన్ పతంగి ఆకర్షణగా నిలిచింది. గత ఏడాది ఈ ఫెస్టివల్‌కు 3.83 లక్షల మంది సందర్శకులు వచ్చారు. ఈ ఏడాది ఆ సంఖ్య 5 లక్షలకు వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఇక్కడికి వచ్చేవారు ధోలవీర, ఐక్యతా విగ్రహాన్ని కూడా సందర్శిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభిస్తోందని పేర్కొంది.



# యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..
## గంటలో స్టాక్ మార్కెట్‌లో మారిన సీన్

ముంబయి: అమెరికా టారిఫ్ భయాలు.. విదేశీ మదుపర్ల అమ్మకాలతో ఉదయం భారీ నష్టాల్లో మొదలైన సూచీలు.. అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నాయి. దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. 25,500 దిగువకు వెళ్లిన నిఫ్టీ.. మళ్లీ లాభాల బాట పట్టాయి. అదీ కేవలం గంట వ్యవధిలోనే. అంతలా మార్కెట్‌ను ప్రభావితం చేశారు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్. అంబాసిడర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా

పేజి 2లో ▶



## రిట్ విషయంలో సీఎం రేవంత్ తీరును ప్రజాక్షత్రంలో ఎండగడతాం: హరీశ్ రావు

నిజస్వరూపం బయటపడింది: గతంలో పాలమూరు ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ హక్కులను ఏపీకి దారదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

చర్చల వెనుక మర్మం: "కోర్టులు వద్దు.. చర్చించుకుందాం" అని రేవంత్ రెడ్డి అనడం వెనుక ఉద్దేశం తెలంగాణ నీటి హక్కులను ఏపీకి అప్పగించడమేనా? అని ప్రశ్నించారు.



## శిర్డీ సాయినాథుడ్ని దర్శించుకున్న మంత్రి లోకేశ్ దంపతులు



అమరావతి: శిర్డీలోని సాయినాథుడ్ని ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి దర్శించుకున్నారు. సాయిబాబాకు నిర్వహించే కాగడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ దంపతులకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. హారతి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీగా ఉండేందుకు వైకాపాకు అర్హత లేదు: పార్థసారథి



## పండుగ రద్దీ వేళ 12 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు.. రూట్..టైమింగ్స్ ఇవే!



# యూరియా ఇవ్వని వ్యక్తి..
## యూరియా ఇవ్వని వ్యక్తి..
## పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?:
## సీఎం రేవంత్‌పై కేటీఆర్

- పరిశ్రమల తరలింపు: గత ప్రభుత్వ హయాంలో తాము తెచ్చిన 14 పరిశ్రమలు ఇప్పుడు రేవంత్ రెడ్డి తీరు వల్ల రాష్ట్రం నుంచి వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆరోపించారు.
- యూరియా మరియు రైతుల సమస్య: రైతులకు కనీసం యూరియా కూడా అందించలేకపోయిన వ్యక్తి, పాలమూరును సస్యశ్యామలం చేస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.



## ఆత్రేయపురంలో 'సంక్రాంతి' సందడి.. ప్రారంభమైన పడవల పోటీలు



రావులపాలెం పట్టణం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సంక్రాంతి సంబరాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మూడు రోజుల పాటు 'సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ' పేరిట వివిధ పోటీలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈత, రంగవల్లుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ జరిగాయి.

పేజి 2లో ▶

## పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ ఉపయోగం: మంత్రి నిమ్మల



అమరావతి: తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం - నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు.

పేజి 2లో ▶

## నీతిఆయోగ్ సూచనలతో ఉపాధి హామీ పథకంలో మార్పులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



# సంపాదకీయం

## ‘సర్’ కుత్సితం, ఓటు పరిహాసం

రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్ల స్వారీ నుంచి రాష్ట్రపతి స్థానాన్ని తక్కువ చేయడం వరకూ రాజ్యాంగ వ్యవస్థల దుర్వినియోగం, వీటిపై అత్యున్నత న్యాయస్థానంలోనే ఆలస్యాలు, అరకొర సాంకేతిక సమర్థనలూ మోడీ ప్రభుత్వ హయాంలో పరిపాటిగా మారాయి. అత్యున్నత న్యాయ వ్యవస్థలోనూ వివాదాస్పద పరిణామాలు సంభవిస్తున్నాయి. వీటిలో మరింత ఆందోళనకరమైందీ, ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన ఓటుకే చేటు తెచ్చేది ‘సర్’ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) తతంగం. దీనిపై ప్రతిపక్షల విమర్శలు తప్ప బడా మీడియాలో ఎలాంటి తీవ్ర చర్చ జరక్కపోవడం ఆశ్చర్యమేగానీ అనూహ్యం కాదు. గత నెలలో ముగిసిన పార్లమెంటు సమావేశాలలోనూ ‘సర్’ను చర్చకు పెట్టడానికి తీవ్ర పోరాటం అవసరమైంది. ఆ చర్చలో పాల్గొంటూ హోంమంత్రి అమిత్ షా ఈ దేశ ప్రధాని, ముఖ్యమంత్రి వంటి కీలక పదవులకు విదేశీయుల ఓట్లతో ఎన్నికయ్యే అవకాశం కల్పించబోము అని తీవ్ర హెచ్చరికలే చేశారు.

2024లో జరిగిన ఎన్నికల వరకూ దేశంలో అసలు ‘సర్’ అనే మాట లేదు. రాజ్యాంగం 324వ అధికరణం ఎన్నికల కమిషన్ నియామకం గురించి చెబుతుంటే 326వ అధికరణం మధ్యలో ఓటర్ల జాబితాల సవరణ పరిశీలన గురించి చెబుతుంది. దాన్ని స్పెషల్ రివిజన్, సమ్మరీ రివిజన్ అనే పేర్లతోనే పిలిచేవారు. 2024 ఎన్నికల తర్వాత 2025 జూన్‌లో బీహార్ శాసనసభ ఎన్నికలు జరగవలసి వుండగా నెల రోజుల ముందు ఎన్నికల సంఘం హఠాత్తుగా ఈ ‘సర్’ ప్రక్రియను ప్రకటించింది. అది కూడా నెల రోజుల లోపల పూర్తి కావాలని ఆదేశించింది. ఆరున్నర కోట్ల మంది ఓటర్లను అంత తక్కువ వ్యవధిలో పరిశీలించడం సాధ్యం కాదని చెప్పినా పెడచెవిని పెట్టింది. ఓటరు నమోదు కోసం పదకొండు పత్రాలలో ఏదైనా ఒకటి చూపించాలని చెప్పింది. చివరకు దాదాపు 69.5 లక్షల ఓట్లను తొలగించి శాసనసభ ఎన్నికలు జరిపింది. ఒక్క ఓటును కూడా చేర్చింది లేదు. అందుకే దీన్ని స్పెషల్ ఇంటెన్సివ్ రిమూవల్ (తొలగింపు) అనడమే సరైంది. బీహార్‌లో పోలింగ్ జరిగినప్పుడు తమ పేరు లేదంటూ అనేక చోట్ల ఓటర్లు ఆందోళన చేశారు. ఫలితం లేదు. ఆ వెంటనే మరో పన్నెండు రాష్ట్రాలలో ‘సర్’ చేపట్టారు. వీటిలో పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు వంటివి ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రాలు మాత్రమే గాక బిజెపి యేతర పార్టీల పాలనలో వున్నాయి. యు.పి, గుజరాత్, గోవా వంటివి కూడా వున్నాయి. వీటన్నిటిలోనూ కోట్ల ఓట్లు తొలగించబడ్డాయి. తమిళనాడులోనే 97 లక్షల ఓట్లు, యు.పి లో 2.95 కోట్ల ఓట్లు తీసివేయడం కొన్ని దేశాల జనాభా కంటే ఎక్కువగా వుంది.

### అంతా రహస్యమే

గతంలో ఓటరుగా చేరండంటూ ప్రచారోద్యమాలు నడిచేవి. ఓటరు ఐ.డినే గాక ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు ఖాతా, ఐడెంటిటీ కార్డు వంటివి నాలుగైదు పత్రాలలో ఏది తెచ్చినా చాలని ముందే ప్రకటించేవారు. ఇప్పుడు మొత్తం మారిపోయింది. ఎవరిని తొలగించారో జాబితా ఇవ్వడానికి కూడా ఎన్నికల సంఘం నిరాకరిస్తే సుప్రీం కోర్టు వెంటపడాల్సి వచ్చింది. ఇప్పటికైనా ఓటరు వారి బూత్‌లో చూసుకోవలసిందే గానీ తగిన వ్యవధితో సమగ్ర జాబితా లేకుండా పోయింది. ఇ.సి ఏర్పాటు పూర్తిగా ప్రధానమంత్రి చేతుల్లోకి వెళ్లిపోయింది. ఎన్నికల కమిషనర్లు పొరబాటు చేసినా చర్య తీసుకోకుండా ముందస్తు రక్షణ (ఇమ్యూనిటీ) కల్పిస్తూ చట్టం చేయబడింది.

దేశానికి గర్వకారణమైన నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్య సేన్‌కు కూడా విదేశీయుడు కాదని నిరూపించుకోవలసిందిగా నోటీసు ఇచ్చారు (సోనియా గాంధీ పౌరసత్వం పొందకుండానే ఓటరుగా నమోదైనారనే దానిపై ఢిల్లీ హైకోర్టు ముందే విచారణ జరుపుతున్నది.). దక్షిణ గోవా కాంగ్రెస్ ఎం.పి విరియాటో ఫెర్నాండెజ్‌కు అధికార పత్రాలతో తన పౌరసత్వం నిరూపించుకోవలసిందిగా ఎన్నికల సంఘం నోటీసులిచ్చింది. ఆయన గతంలో 28 ఏళ్లపాటు నౌకాదళాధికారిగా పనిచేశారు. వీరందరూ పొరబాటుదారులు గనక ప్రత్యేకంగా నోటీసులు జారీ చేయవలసి వచ్చిందా? ‘సర్’ కేసు విచారిస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ‘ఈ పత్రాలు ఇప్పటికిప్పుడు మేమే చూపించలేం. మామూలు మనుషులు ఎక్కడ చూపించగలర’ని ప్రశ్నించారు. 2003 ఓటరు జాబితాలను ఆధారంగా తీసుకుని 2025-26లో పోల్చి చూస్తే ఇలాంటి తేడాలు రాకుండా ఎలా వుంటాయి? అందులోనూ 39 శాతం మంది వలసలు పోయే బీహార్ వంటి చోట్ల ఇళ్ల సర్వేలో కనిపించలేదు గనక కోట్ల మందిని తీసేయడమేంటి?

### 2003 దేనికి? పౌరసత్వం సవాలేంటి?

ఈ గందరగోళం కావాలని సృష్టించిందే. ఎప్పుడైనా రెన్యువల్ లేదా వెరిఫికేషన్ అంటే వున్న పత్రాన్ని లేదా ఆధారాన్ని చూస్తారు. 2025లో వెరిఫికేషన్ అంటే అంతకు ముందు ఎన్నికలు జరిగిన నాటి జాబితాలు చూడాలి. 2019, 2014 ఎన్నికలకు ఉపయోగించిన జాబితాలు ఎందుకు అక్కరకు రాకుండా పోయాయి? అలాగే రాష్ట్రాలలోనూ అంతకు ముందు ఎన్నికల తేదీలను చూడాలి. కానీ 2003ను కొలబద్దగా ఎందుకు తీసుకున్నట్టు? గుజరాత్‌లో మారణకాండ అనంతరం ఎన్నికలు జరిపించి మోడీ రెండవసారి ముఖ్యమంత్రి కావడం, వెంటనే 2004 ఎన్నికలలో వాజ్‌పేయి ప్రభుత్వం ఓడిపోవడం అప్పుడే జరిగాయి. దానికీ ఈ ఎంపికకూ ఏమైనా సంబంధం వుందేమో ఇ.సి కే తెలియాలి కానీ మొత్తం ‘సర్’ పారదర్శకత్వాని నిగూఢ వ్యవహారంగా తయారైంది. ప్రస్తుత దఫా ముగిసిన తర్వాతనే ‘సర్’ ప్రక్రియ రాజ్యాంగ బద్దత తేలుస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రకటించడంబట్టి చూస్తే జరగబోయే శాసనసభ ఎన్నికలకు ఇదే కొనసాగడం తథ్యం. ఒక్క బిజెపి తప్ప ఏ జాతీయ పార్టీ గానీ చాలా ప్రాంతీయ పార్టీలు గానీ ‘సర్’ను బలపర్చడం లేదు. టిడిపి, జనసేన, వైసిపి, బిఆర్ఎస్ వంటివి మాత్రం వ్యతిరేక పోరాటం చేయడం లేదు.

రాజ్యాంగం రెండవ భాగంలో పౌరసత్వం సంబంధించిన నిబంధనలున్నాయి. 324వ అధికరణంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఎన్నికల సంఘం అధికారాలు వున్నాయి. ఈ రెండు చోట్ల చూస్తే ఎక్కడా ఇ.సి పౌరసత్వం ఇస్తుందని కానీ నిర్ధారిస్తుందని కానీ లేదు. ఒక దశలో అంటే రాష్ట్రాల వాదన వినేప్పుడు సుప్రీం కోర్టు ధర్మాసనం కూడా ‘పౌరసత్వం మీ బాధ్యత కాదు కదా?’ అని ఇ.సి ని ప్రశ్నించింది. అదే సమయంలో మరోవైపు నుంచి ‘దేశ పౌరులు కాని వారికి ఓటు హక్కు

## యూరియా ఇవ్వని వ్యక్తి.. పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?: సీఎం రేవంత్‌పై కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

మహబూబ్‌నగర్: బీఆర్ఎస్ హయాంలో పెట్టిన పరిశ్రమలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మహబూబ్‌నగర్‌లో ఐటీ హబ్ పెట్టి 14 పరిశ్రమలు తెస్తే ఇప్పుడు పారిపోయేలా చేశారని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని విమర్శించారు. యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా చేశారు.

“కృష్ణా జలాలు మన వద్ద ఉన్నప్పుడే తీసుకుంటే కిందకు వెళ్లవు. ఈ విషయంలో పాత బాస్‌కు కోపం రావద్దు.. కేసీఆర్‌కు పేరు రావద్దనేది రేవంత్ ఆలోచన. రేవంత్ రెడ్డి నిజాయతీ గల మోసగాడు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ చెప్పేవారు. పదేపదే మోసపోతే ప్రజలదే తప్పు అవుతుంది. అభివృద్ధి పనులకు డబ్బులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. డబ్బులు మూటలు కట్టి దిల్లీకి పంపితే రాష్ట్రంలో పనులకు ఎలా వస్తాయి? ఆంధ్రా కాంట్రాక్టర్లకు సీఎం పెద్దపీట వేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యేనే అంటున్నారు. తమ ప్రభుత్వం వస్తుందో? రాదో? తెలియదు. హామీ ఇవ్వనని జూపల్లి చెప్పారు. హామీలు, పథకాల అమలు గురించి ప్రశ్నిస్తే దూషిస్తున్నారు. అదృష్టం బాగుండి రేవంత్ సీఎం అయ్యారు” అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ఇప్పుడు గుర్తులు ఉంటాయ్..

“సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకుండా ఎన్నికలు జరిగాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో మన పార్టీ సత్తా ఏంటో చూపించాలి. కేవలం కేసీఆర్, కారు గుర్తును మాత్రమే గుర్తు పెట్టుకోవాలి. అన్నీ ఆలోచించే అభ్యర్థిని బీఆర్ఎస్ నిలబెడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేకపోయినా కేసీఆర్ ఉంటారని ప్రజలు భావించారు. ఎమ్మెల్యేలు లేకుంటే కేసీఆర్ ఎలా ఉంటారనే లాజిక్ మరిచారు. అందుకే, మళ్లీ తప్పు చేయకుండా, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి. రెండేళ్ల తర్వాత కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి పనులు పరుగులు పెడతాయి. కొడంగల్ సహా 14 స్థానాల్లో కాంగ్రెస్‌ను ఈసారి ప్రజలు బొందపెడతారు. జిల్లాలను ముట్టుకుంటే అగ్గి రగులుతుంది. కాంగ్రెస్‌ను దహించివేస్తుంది” అని కేటీఆర్ అన్నారు.

## పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ ఉపయోగం: మంత్రి నిమ్మల

మొదటి పేజీ తరువాయి

పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. “గోదావరిలో పుష్కలంగా నీరుందనే కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు. పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. అందుకే, పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయి” అని నిమ్మల వెల్లడించారు.

## ఆత్రేయపురంలో ‘సంక్రాంతి’ సందడి.. ప్రారంభమైన పడవల పోటీలు

మొదటి పేజీ తరువాయి

రెండో రోజు డ్రాగన్ పడవల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధికారులు ప్రారంభించారు. దీనిలో పాల్గొనేందుకు పలు రాష్ట్రాల నుంచి సుమారు 250 మంది వచ్చారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో ఆత్రేయపురంలో సందడి వాతావరణం నెలకొంది.

## నీతిఆయోగ్ సూచనలతో ఉపాధి హామీ పథకంలో మార్పులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు.

“ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాం”అని తెలిపారు.

### అదే అయితే మూడుసార్లు ఎలా గెలుస్తాం?

భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడు సార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు.

### అక్కడకు వెళ్లి అలా అడుగుతారా?

హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## చలానా పడిన వెంటనే.. ఖాతా నుంచి చెల్లింపు జరగాలి: రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. “సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది”అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### ఈ ఉద్యమంలో అందరూ పాల్గొనాలి: డీజీపీ శివధర్‌రెడ్డి

ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు: ఏపీ సీఎం చంద్రబాబు

అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

## రిట్ విషయంలో సీఎం రేవంత్ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతాం: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పోలవరం - నల్లమల సాగర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ నిజస్వరూపం, ద్రోహబుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందన్నారు. గతంలో పాలమూరు ప్రాజెక్టుపై రైతులతో ఏపీ రిట్ వేయించి స్టే తెచ్చుకుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ విచారణార్హత లేని పిటిషన్ వేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను ఏపీకి ధారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.

“రిట్ ఉపసంహరించుకుని సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. దీంతో పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇచ్చినట్లైంది. నాలుగు రాష్ట్రాల వాదనలు వినడమనేది ఏళ్లు గడిచినా ముగియని కథే. ఈలోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకుంటుంది. తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ ఏపీ నీళ్లు తరలించుకుపోతుంది. సుప్రీంకోర్టులో బలహీన రిట్.. సంక్రాంతి వేళ చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన గిఫ్ట్. టెండర్ చివరి తేదీ తర్వాత కోర్టుకు వెళ్లి నల్లమల సాగర్‌కు పరోక్షంగా రేవంత్ అంగీకరించారు. పసలేని రిట్ వేసి సంపూర్ణంగా నల్లమల సాగర్‌కు మద్దతు ఇచ్చారు. పంచాయితీలు, కోర్టులు వద్దు.. చర్చించుకుందామన్న రేవంత్ మాటల ఆంతర్యమేంటి? తెలంగాణ నీటి హక్కులను గుంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమేనా చర్చల లక్ష్యం. రేవంత్ రెడ్డి.. గురు దక్షిణ కోసం ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. రేవంత్ రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడుతాం” అని హరీశ్ రావు తెలిపారు.

## యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..

మొదటి పేజీ తరువాయి

ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

భారత్- అమెరికా కీలక భాగస్వాములని సెర్గియో వ్యాఖ్యానించారు. మిత్రులన్నాక అభిప్రాయ భేదాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 13న ఇరు దేశాల మధ్య తదుపరి దశ వాణిజ్య చర్చలు ఉంటాయని చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయి. దీంతోపాటు సిలికాన్ సరఫరా కోసం అమెరికా నేతృత్వంలో వ్యూహాత్మకంగా ఏర్పాటైన ప్యాక్స్‌సిలికాన్ కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొనడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో ఐదు రోజుల వరుస నష్టాల నుంచి మార్కెట్‌లు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర రికవర్ అయ్యింది.

### సూచీల గమనం ఇలా..

సెన్సెక్స్ ఉదయం 83,435.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,576.24) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,861.07 వద్ద కనిష్ఠాన్ని తాకింది. సెర్గియో గోర్ ప్రకటన తర్వాత లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 83,962.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 301.93 పాయింట్ల 83,878.17 వద్ద ముగిసింది. 25,473.40 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ.. ఇంట్రాడేలో 25,813.15 వద్ద గరిష్ఠానికి చేరుకుంది. చివరికి 106.95 పాయింట్ల లాభంతో 25,790.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.02 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది.15న సెలవు: మహరాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌కు ఈ నెల 15వ తేదీన సెలవు రానుంది. ఈక్విటీ, డెరివేటివ్స్, కమొడిటీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ వెల్లడించాయి.

## రాజకీయ పార్టీగా ఉండేందుకు వైకాపాకు అర్హత లేదు: పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

అమరావతి: తిరుమలలో వైకుంఠ ద్వారా దర్శనాలు చక్కగా నిర్వహించామని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దర్శనాలు సమర్థంగా నిర్వహించామనే విషయాన్ని వైకాపా తట్టుకోలేపోతుందని విమర్శించారు. తిరుమలలో అపవిత్రం జరిగిందని దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నినవారంతా పోలీసులకు చిక్కారని, నిందితులు భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులని తిరుపతిలో చెప్పుకొంటున్నారని తెలిపారు.

## పండుగ రద్దీ వేళ 12 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు.. రూట్.. టైమింగ్స్ ఇవే!

మొదటి పేజీ తరువాయి



సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో రైల్వే అధికారులు మరికొన్ని ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. విశాఖ-విజయవాడ మధ్య 12 జన్‌సాధారణ్ (అన్ రిజర్వుడ్) రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించారు. జనవరి 12, 13, 14, 16, 17, 18 తేదీల్లో ఈ రైళ్లు సర్వీసులందించనున్నాయి. విశాఖ - విజయవాడ జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ (08567) రైలు నిర్ణీత తేదీల్లో విశాఖలో ఉదయం 10 గంటలకు బయల్దేరి సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుకోనుంది. అలాగే, విజయవాడ - విశాఖ ప్రత్యేక రైలు (08568) విజయవాడలో సాయంత్రం 6.30 గంటలకు బయల్దేరి రాత్రి 12.35 గంటలకు విశాఖ చేరుకోనుంది. ఈ ప్రత్యేక రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, గన్నవరం స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

# వయోవృద్ధులకు ప్రాణమ్ డేకేర్ సెంటర్స్

**– ముఖ్యమంత్రి తెరిసిందు ముసలోళ్ళు వాడుకోండి**
**– జిల్లా సంక్షేమ అధికారి బి. కృష్ణవేణి**





**తెలుగు వెలుగు: వికారాబాద్, ప్రతినిధి, జనవరి: 12,**
వయోవృద్ధుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రణామ్ష పేరిట డేకేర్ సెంటర్ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి వర్చువల్గా ప్రారంభోత్సవం నిర్వహించారు. అన్ని జిల్లాలో డేకేర్ సెంటర్లు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సంక్షేమ అధికారి బి.కృష్ణవేణి మాట్లాడుతూ మన జిల్లాలోని వయోవృద్ధుల సంక్షేమ కోసం డేకేర్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.
వయోవృద్ధుల యొక్క బాగోగులను చూసుకునేందుకు, వారిలో ఉన్న ఒంటరితనాన్ని దూరం చేసేందుకు. ప్రణామ్ష పేరిట ఈ కేంద్రాల్లో సేవలు కొనసాగుతాయి. వయోవృద్ధులు సామాజికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఇవి ఉపయోగపడ తాయని అన్నారు. వృద్ధుల జీవన నాణ్యతను మెరుగుపర్చడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ డేకేర్ సెంటర్ ఆదివారంతో పాటు ప్రభుత్వ సెలవులు మినహా ఇతర అన్ని రోజుల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య నడుస్తాయని తెలిపారు. ఈ డేకేర్ సెంటర్ లో వయోవృద్ధుల కాలక్షేపం కోసం టీవీ, ఇంటర్నెట్, లైబ్రరీ, ఇండోర్ గేమ్స్ మొదలైన సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ =వష్మిష్టుతీస్రముఎశ్రీవ జిల్లాలోని సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వారం లోపు పరిష్కరించండి

**– వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్**




**తెలుగు వెలుగు:వికారాబాద్ ప్రతినిధి,జనవరి:12,**
ప్రజావాణి కార్యక్రమము లో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 54 ఫిర్యాదులు వచ్చాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డిఓ వాసుచంద్ర, డిఆర్డిఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు చేసుకున్నారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచ కుండా ప్రజ ల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత మస్తాన్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**– శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీనాయకుడు మస్తాన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం ద్వారా పార్టీలో మంచి గుర్తింపు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకురాలు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి



**అమీర్పేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) జనవరి 12**
అమీర్పేట్ డివిజన్ పరిధిలోని హెచ్డిఎఫ్సి బ్యాంక్ సమీపంలో స్వామి వివేకానంద జయంతి 164 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినది ఈ కార్యక్రమాన్ని అమీర్పేట్ డివిజన్ అధ్యక్షులు అనంత పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శిలు చందు ముదిరాజ్ రజిత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రధాన అత్యధిక అమీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కేతినేని సరళ హాజరై స్వామి వివేకానంద ఆశయాలు ఆదర్శ లను స్మరించారు అలాగే మహంకాళి జిల్లా ఉప అధ్యక్షులు కాసాని శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా పాల్గొని తమ సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిళా మోర్చా యువ మోర్చా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానంద జయంతిని ఘనంగా జరిపారు

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఐఆర్ పి భవనాలు నిర్మాణం.

**– ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**తెలంగాణ తెలుగు వెలుగు, ప్రతినిధి, వికారాబాద్ జనవరి:12,**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. స్సి, ఎస్టి, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలా మాదిరిగా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి చేయబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాల తో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 4 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గం ల లో పనులు మొదలు అయ్యాయని, మిగతా రెండు అగ్రిమెంట్ దశ లో ఉన్నాయని, పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి జె ఆర్ చిరస్మరణీయుడు

**– పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత ...**
**– అనిల్ కుమార్ యాదవ్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
సిఎల్పీ మాజీ నేత స్వర్గీయ పి.జనార్దన్ రెడ్డి. పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత,అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ కొనియాడారు , ప్రతి పేదవాడికి నివాసం ఉండాలని, సొంతింటి కల నెరవేర్చడం కోసం ప్రజల పక్షాన నిలబడి ఎవరికి కష్టం వచ్చినా తనకు వచ్చినట్లుగా భావించి వారికి అండగా ఉండి పోరాడిన గొప్ప వ్యక్తిని ఈ సందర్భంగా కొన్ని యడారు, స్వపక్షలోనైనా విపక్ష నాయకుడై వేల ఎకరాల భూములను పేదలను అందించిన మహా నాయకుడిగా అవతరించి నేడు చిరస్మరణీయుడనారు. మహానగరానికి తాగునీటిని అందించి నగరానికి భగీరధుడైనాడని, కార్మిక లోకానికి ఎనలేని సేవలందించి కార్మిక దేవుడిగా ప్రజలందరూ పీజేఆర్ ను హక్కున చేర్చుకొన్నారని పీజేఆర్ జయంతి సందర్భంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని ఆయనను స్మరిస్తూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫూర్, ఆజాం యువజన, విదార్థి విభాగాల నాయకులు శ్రీకాంత్,మహేందర్,లవ కుమార్,వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చెయ్యండి

**– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**



**తెలుగు వెలుగు: వికారాబాద్, ప్రతినిధి, జనవరి:12,**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు, ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నేడు 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట, ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థా నిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

**తెలుగు వెలుగు శంకరపల్లి జనవరి 12**

**రోడ్డు మరియు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..**







తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ వర్షమైనందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రత్యేక నిధులు కూడా మంజూరు చేస్తారని రోడ్డు మరియు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం శంకర్ పల్లి మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయలతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మునిసిపాలిటీలలో ఈసారి కాంగ్రెస్ పార్టీ దే పై చేయి ఉంటుందని అన్నారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పై అయిందని ప్రజలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని చెప్పారు. ఈసారి జెడ్పిటిసి ఎంపీటీసీలు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే గెలుపొందుతారని తెలిపారు మునిసిపాలిటీకి చెందిన జెసిబి ని కూడా మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ ఇంజనీర్ నరేష్, మేనేజర్ అర్జున్ కుమార్, ఏఎంసి మాజీ చైర్మన్ ప్రకాష్ గుప్తా, గుడిమల్కాపూర్ ఏఎంసి మాజీ చైర్మన్ డి. వెంకట్ రెడ్డి శంకర్ పల్లి మాజీ ఉపసర్పంచ్ సాతా ప్రవీణ్ కుమార్, పొద్దుటూరు మాజీ ఎంపీటీసీ జిల్లా మాజీ ఎంపీటీసీఫోరం అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, ప్రొద్దుటూరు సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా,శంకర్ పల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సురేందర్ గౌడ్,గోపులారం మాజీ సర్పంచ్ జిల్లా సర్పంచ్ ల సంగం అధ్యక్షులు పొడవు శ్రీనివాస్, నాయకులు ఎస్. అనంతరెడ్డి, చేకూర్త గోపాల్ రెడ్డి, కాడి గారి రాజశేఖర్ రెడ్డి, కావలి గోపాల్, ఏఎంసీ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ జైళ్ల శాఖలో సమగ్ర సంస్కరణలు

- డిజిటల్, పునరావాసంలో గణనీయమైన పురోగతి
- డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్

**తెలుగు వెలుగు, హైదరాబాద్, జనవరి 12:** తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖలో 2025 సంవత్సరంలో గణనీయమైన సంస్కరణలు, సాంకేతిక పురోగతి, ఖైదీల పునరావాసం మరియు సిబ్బంది సంక్షేమంలో స్పష్టమైన మార్పులు చోటు చేసుకున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ తెలిపారు. తెలంగాణ జైళ్ల శాఖ వార్షిక నివేదిక వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్లడించారు. 2025లో మొత్తం జైలు ప్రవేశాలు 11.8 శాతం పెరిగాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు (135.6%) మరియు మద్యం తాగి వాహనం నడిపిన కేసులు (152%) అత్యధికంగా పెరిగినట్లు పేర్కొన్నారు. అయితే విదేశీ ఖైదీల సంఖ్య తగ్గడం గమనార్హమన్నారు.






కోర్టు ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుందని, 2025లో 69.47 శాతం కేసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించామని తెలిపారు. ఇది భద్రత, వ్యయం తగ్గింపుతో పాటు న్యాయప్రవేశాన్ని వేగవంతం చేసిందన్నారు.
లీగల్ ఎయిడ్ వ్యవస్థ బలోపేతం అయిందని, రాష్ట్ర వ్యాప్తంగా 155 లీగల్ ఎయిడ్ అడ్వకేట్లు, 47 పారా లీగల్ వాలంటీర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. జైల్ అదాలత్‌ల ద్వారా 985 మంది ఖైదీలు విడుదలయ్యారని పేర్కొన్నారు. అలాగే పేద ఖైదీలకు బెయిల్ సహాయం పథకం అమలులో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు.
పునరావాసమే లక్ష్యంగా తెలంగాణ జైళ్ల శాఖ పనిచేస్తోందని, 2025లో 79 శాతం శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించామని తెలిపారు. జైలు పరిశ్రమల ద్వారా ఖైదీలు రూ.1.63 కోట్లకు పైగా వేతనాలు సంపాదించారని వివరించారు. వడ్డీ లేని రుణాలు ఖైదీలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు.
దేశంలోనే తొలిసారిగా నివృత్తి డీ -అడిక్షన్ కేంద్రాలు, సెంటెన్స్ ప్లానింగ్ విధానం, వేస్ట్ టు వెల్త్, తేనెటీగల పెంపకం, పుష్పాల నుంచి అగరబత్తీల తయారీ వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.
ఆరోగ్య సంరక్షణలో భాగంగా, ప్రతి ఖైదీకి తప్పనిసరి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 2025లో 379 శస్త్ర చికిత్సలు, అనేక ప్రత్యేక చికిత్సలు, 13 మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 6,597 మంది ఖైదీలు పాల్గొన్నారు అన్నారు.
సాంకేతిక ఆధునీకరణలో భాగంగా సీఐజేఎస్ 2.0 కింద రూ.2.5 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఐటీ సెల్ ఏర్పాటు, స్వాగతం పోర్టల్, జైళ్ల వెబ్‌సైట్, ఈ-ఆఫీస్, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ అమలులోకి తెచ్చామని తెలిపారు.
మౌలిక వసతుల అభివృద్ధిలో సిద్ధిపేట జిల్లా జైలు, కొత్త బ్యారక్స్ పూర్తి, హై సెక్యూరిటీ జైలు మరియు నేషనల్ ప్రిజన్ అకాడమీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.
సిబ్బంది సంక్షేమానికి ఆరోగ్య బీమా, రుణాలు, జీతభత్యాల ప్యాకేజీలు, క్రీడా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.
ఈ సందర్భంగా తెలంగాణ జైళ్ల శాఖకు ఖైదీల పునరావాసం, సమాజంలో తిరిగి కలపడంలో ఉత్తమ పనితీరుకు స్కోచ్ అవార్డు, అలాగే సెంట్రల్ ప్రిజన్ చెర్లపల్లి -- దేశంలోనే ఉత్తమ పరిశుభ్ర జైలుగా గోల్డ్ మెడల్ లభించిందని తెలిపారు. 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్‌లో తెలంగాణ అత్యధిక బంగారు పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుని విజేతగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభినందించారని గర్వంగా పేర్కొన్నారు.
“తెలంగాణ జైళ్ల శాఖ కేవలం కస్టడీకి పరిమితం కాకుండా, సంస్కరణలు, గౌరవం, సాంకేతికత, పునరావాసం అనే దిశగా ముందుకు సాగుతోంది” అని డీజీపీ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో వై రాజేష్ ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, ఎన్ మురళి బాబు ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, డిఐజి హైదరాబాద్ రేంజ్ డాక్టర్ డి శ్రీనివాస్ మరియు డీఐజీ వరంగల్ రేంజ్ ఎం సంపత్ లు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 164 వ జయంతి

- యువత వివేకానందుని అడుగుజాడలో నడవాలి రవి కుమార్ యాదవ్
- ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు
- ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు....
- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి ఆఫీస్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గార్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళు లర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మన ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు,
మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు, ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు మరియు దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్యమంలో నాయకులు నాగులు గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి, కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు ,సత్యనారాయణ రాజు రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్ ,రాజేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్ శివారెడ్డి , విజయేందర్ , పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ ,బాబు ముదిరాజ్ ,రాము ,వేణుగోపాల్ రెడ్డి,మహేందర్ యాదవ్ ,రాము యాదవ్ ,రెడ్డమ్మ, సాయి, తదితరులు పాల్గొన్నారు.







# దేశ ఖ్యాతిని నల్లిమూలల చాటి చెప్పిన వ్యక్తి వివేకానంద

- బిజెపి నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అని బిజెపి నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గౌతమీ నగర్ మున్సిపల్ పార్కు, చందానగర్ లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానంద ఆశయాలకు అనుగుణంగా ఆయన చెప్పిన మార్గాన యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నూనె సురేందర్, కార్యదర్శి ఆదిశేషయ్య, నూకల తనవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట చౌరస్తాలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు తూము శైలేష్ ఆహ్వానం మేరకు మూసాపేట్ చౌరస్తాలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమైన మహనీయుడని, ఆయన ఆలోచనలు దేశ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. యువత ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ప్రజలు గుండెల్లో నుండి పుటిన మహనీయుడు పిజెర్...

- టి పిసిసి ప్రధాన కార్యదర్శి జగదీష్ గౌడ్...

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
ప్రజల గుండెల్లో పుట్టిన నాయకుడు స్వర్గీయ దబ్బత్ రెడ్డి జనార్ధన్ రెడ్డి అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జి వి . జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సీఎల్పీ మాజీ నేత స్వర్గీయ పి జనార్ధన్ రెడ్డి జయంతి వేడుకలు శేర్లింగంపల్లి నియోజకవర్గం లో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో జగదీశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి కోటికో ఒక్కరే ఇలాంటి నాయకులు పుడతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత అన్నారు. మహానగరానికి తాగునీటిని అందించి ప్రజల దాహాన్ని తీర్చిన అపర భగీరథుడని ఈ సందర్భంగా కొనియాడారు, వేల ఎకరాల ప్రభుత్వ భూమి నీ పేద ప్రజలకు అందించి సొంతింటి కల నెరవేర్చిన మహాయోధుడన్నారు. ఎన్నో పరిశ్రమలలో కార్మికులకు అండగా ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ఎనలేని సేవలు అందించిన కార్మిక దేవుడిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ జరిపాటి జైపాల్ మాట్లాడుతూ పేదవాడి కళ్ళల్లో కన్నీటి చుక్క స్వర్గీయ పి జనార్ధన్ రెడ్డి అని అన్నారు. ఎలాంటి కష్టం వచ్చినా వారికి అండగా ఉండి ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ప్రజ పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, ఎలమంచిలి ఉదయ్, కట్ట శేఖర్ రెడ్డి, ఊరిటి వెంకట్రావు, దొంతి శేఖర్, సత్తిరెడ్డి, మైపాల్ యాదవ్, మిరియాల ప్రీతం, మధు, సునీత ప్రభాకర్ రెడ్డి, రవి, పార్వతి, నరేందర్, రాంచందర్, పద్మినీప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.







## ప్రత్యేక ఆకర్షణ తొ పతంగుల దుకాణాలు



**శంకర్ పల్లి తెలుగు వెలుగు జనవరి 12**
సంక్రాంతి పండుగ సందర్భంగా శంకర్ పల్లి పట్టణంలో వివిధ ఆకర్షణాలతో పాతంగుల దుకాణనాలు వెలిసాయి, దింతో చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటలను కొనుగోలు చేయడానికి ఎగబడుతూన్నారు, కొన్ని దుకాణాలలో రాత్రి పూట ఎగురావేసే గాలిపటలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి, పట్టణంలోని హైదరాబాద్ రోడ్ గల జిషన్ కైట్ షాప్ లో పతంగులు పలువురుని ఆకర్షస్తున్నాయి, ఈ షాప్ లో చైనా మంజ ఉండదు అందుకే చిన్నారుల తల్లితండ్రులు ఈ షాప్ పతంగులు కొనుగోలు చేస్తున్నారు

# కాలనీలు పరిశుభ్రంగా ఉండాలి జోనల్ కమిషనర్ హేమంత్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శానిటేషన్ రివ్యూ మీటింగ్ శేరిలింగంపలి జోన్ మీటింగ్ హాల్ లో జోనల్ కమిషనర్ హేమంత్ అధ్యక్షతన జరిగింది.ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రధానంగా పరిశుభ్రత చర్యలను ఏలా చేయాలో సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్‌లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు.
ప్రతి షాపు , కమర్షియల్ ఏరియా దుకాణాలలో డస్ట్ బిన్ ఏర్పాటు చేయాలి దానికి గాను ఈ నెల 15 తారీకు ఆఖరి రోజు గా పరిగణించారు లేనిచో పెనాల్టీ పడుతుంది అని ప్రతి దుకాణం కి తెలియచేయమని చెప్పారు, ఈ మీటింగ్ లో ఆల్ డిప్యూటీ కమిషనరులు, ప్రశాంతి, శశిరేఖ, సురేష్, కృష్ణ, ప్రదీప్ ఆల్ డి ఈ ఎస్ ఆర్ పి రాంకీ సిబంది ఉన్నారు.





# దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన వివేకానంద:మల్లిడి శ్రీనివాసరెడ్డి



**తెలుగు-వెలుగు,తూ. గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి)**
భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని అనపర్తి శ్రీ రామకృష్ణ సేవాసమితి వ్యవస్థాపక కార్యదర్శి మల్లిడి శ్రీనివాసరెడ్డి(లెఫ్ట్) అన్నారు. సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకొని అనపర్తి వివేకానంద సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమితి ప్రతినిధులు, విద్యార్థులు వివేకానంద విగ్రహానికి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి(బులి తమ్ము), కార్యదర్శి తాడి చంద్రశేఖర్ రెడ్డి, జిబిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్

**అమీర్పేట్ ( తెలుగు వెలుగు ప్రతినిధి )**
జనవరి 12 సంక్రాంతి సంబరాల్లో బాగంగా ముగ్గుల పోటిలు నిర్వహించిన అమీర్‌పేట్ మాజి కార్పొరేటర్ నామన శేషుకుమారి,దీ=నా మహిళా విభాగం అద్వర్యంలోఅన్ని భస్తీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ప్రధమ బహుమతి హితేషి గౌడ్,రెండవ బహుమతి తనుశ్రీ, ముడవ బహుమతి తులసి గెల్చుకున్నారు. కార్యక్రమంలో అశోక్ యాదవ్, హన్మంత్ రావు, నర్సింహ, బలరాం, నారాయణ రాజు, కుమార్, మల్లన్న గౌడ్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం జనవరి 13, 2026

# ట్రాఫిక్ చలాన్లపై డిస్కౌంట్స్ వద్దు..

– బ్యాంక్ నుంచి నేరుగా చలాన్ల డబ్బు కట్ చేయండి : సీఎం రేవంత్.



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రూల్స్ మరింత కఠినతరం చేయాలని సీఎం రేవంత్?రెడ్డి పోలీస్?శాఖను ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి.చలాన్లు వేయడం.. మళ్లీ డిస్కౌంట్ ఇవ్వడం కాదు.. చలాన్లపై డిస్కౌంట్లు వద్దు.. నేరుగా బ్యాంకు అకౌంట్ నుంచి డబ్బులు కట్? అయ్యేలా బ్యాంకులను సింక్రనైజ్ చేసుకోవాలన్నారు.ట్రాఫిక్ డిపార్టుమెంటులో ఉద్యోగం అంటే డిమోషన్ లా కొందరు ఫీలవుతున్నారు.. ట్రాఫిక్ డిపార్టుమెంటును మరింత బలోపేతం చేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. డీజీ, అడిషనల్ డీజీ స్థాయి అధికారి పర్యవేక్షణతో వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు.
రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మూడు నిమిషాలకు ఓ ప్రాణం పోతుంది. రోడ్డు సేఫ్టీ పై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మైనర్లు వెహికల్స్ తో రోడ్డు ఎక్కడం వల్లే కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. మైనర్లకు బండ్లు ఇవ్వకుండా పూర్తి బాధ్యత పేరెంట్స్ తీసుకోవాలి. తాగి బండి నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.

# భక్తుల మనోభావాలు దెబ్బతీసే చర్యల పట్ల డాక్టర్ "సత్తి" ఆగ్రహం




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అనపర్తి శివారు కొత్తూరులో నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట నిలిపివేయడం జరిగిందని,అనపర్తి విష్ణాలయం వద్ద పార్కింగ్ కు వీలు లేకుండా ఫెన్సింగ్, కుతుకులూరు ఆంజనేయస్వామి ఆలయానికి రూ.15 లక్షల వడ్డీ నష్టం చేకూర్చడం జరిగిందని వైఎస్ఆర్సిపి అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం ముఖ్యంగా బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హిందూ దేవాలయాల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి దేవుడు సొమ్ముతో వ్యాపారాలు చేసే స్థాయికి పాలకులు దిగజారడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకా పలు విషయాలు ప్రస్తావించి హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించవద్దని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.

# మాజీ ఎంపీ మాగంటి ని కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు-వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/రాజమహేంద్రవరం):**
రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ ను మంజీరా హొటల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం అయ్యప్ప స్వామి దీక్ష లో ఉన్న మురళీమోహన్ ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి దీక్ష విరమణకు రాజమహేంద్రవరం విచ్చేయగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో సత్తి దేవదాన రెడ్డి, కూటమి నేతలు తదితరులు ఉన్నారు.

# వాచిక లక్ష తులసి పూజలో మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పొలమూరు):**
శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక లక్ష తులసి పూజా మహోత్సవంలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం అనపర్తి మండలం పొలమూరు మదన గోపాల స్వామి ఆలయంలో వార్షిక లక్ష తులసి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనపర్తి జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ గుడాల ధనలక్ష్మి వెంకటరావు, ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి విజయమని దంపతులు, ఎంపీటీసీ సత్తి కనకా రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి మాణిక్యం దంపతులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తమలంపూడి వీరయ్యమ్మ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు...

– పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
దివంగత మాజీ మంత్రి, కార్మిక నాయకుడు స్వర్గీయ శ్రీ పి.జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్లో ఉన్న పీజేఆర్ విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు, అభివృద్ధి పనులు మరువలేనివని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత పీజేఆర్ దే అని అన్నారు. పీజేఆర్ గారి ఆశయాలు యువతకు ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సమ్మారెడ్డి, పట్వారీ శశిధర్, జి.రవి, భాస్కర్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, గోపాల్, మల్లేష్, నాగయ్య, బాల స్వామి, అగ్ర వాసు, యాదగిరి, సుధాకర్, మహేష్, వెంకట్, రవీందర్, మల్లయ్య, సత్తయ్య, బొర్రా నాగేశ్వర్ రావు, బాబ్జి, నారాయణ, క్యాటరింగ్ వాసు, జోహార్ సింగ్, నాగేష్, మహేష్, మోహన్, పుట్టం దేవి, మహిళలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలతో జీవన ప్రమాణం మెరుగు: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/రంగంపేట):**
గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రంగంపేట మండలం సింగంపల్లిలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించిన అనంతరం రూ.2 లక్షల వ్యయంతో నిర్మించే గోశాల షెడ్డు కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. దొడ్డిగుంటలో రూ. 35 లక్షలు, వెంకటాపురంలో రూ 23 లక్షలు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా రెండు గ్రామాల్లో రూ. రెండేసి లక్షలతో నేర్పించే గోశాల షెడ్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజల రాకపోకలకు సులభమోతుందని, గ్రామాభివృద్ధికి ఇవి కీలకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామ్ నరేష్ నగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్లోని రామ్ నరేష్ నగర్ కాలనీలో జన్మదిన వేడుకలను స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ లోని భారతీయ జనతా పార్టీ నాయకులతో పాటు కాలనీ సభ్యులు హిందుత్వ వాదులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహ దాత అయిన కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సునీల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇవాళ హిందుత్వ గొప్పదనం గురించి ప్రపంచ స్థాయిలో స్థాయిలో ఘనంగా చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయన జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు అరుణ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, బాబు, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అంబదాస్, సీనియర్ నాయకులు చారి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత పిజెఆర్ సేవలు చిరస్మరణీయం... ఎమ్మెల్యే గాంధీ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దివంగత నేత పి జనార్దన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకుపూడి గాంధీ అన్నారు. సోమవారం పిజిఆర్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి డివిజన్ అస్బస్టస్ కాలనీ పాపిరెడ్డి నగర్ రోడ్ నెం.13,14 బ్లాక్ సి లోని పీజేఆర్ విగ్రహం వద్ద పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కేకును కట్ చేసి పిజిఆర్ ఆశయాలను కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయినేని చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్ , పాపి రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి , అస్బెస్టార్స్ కాలనీ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్ తో పాటుగా జిల్లా గణేష్, పీజేఆర్ అభిమానులు, నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ 1లో గల స్వామి వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించిన 163వ జయంతి ఉత్సవాలకి ఛత్రపతి ధర్మ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణు గోపాల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవితం, త్యాగం, దేశభక్తి, యువతకు ఇచ్చిన ఆత్మవిశ్వాస సందేశాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, ఆకుల రాము ఛత్రపతి కమిటీ సభ్యులు నాగేశ్వర్ గుప్తా, ముత్యాల నాగేందర్, తండూర్ సునీత, కర్ర లక్ష్మి, ప్రసన్న, నాగేశ్వర్ ప్రసాద్, కే ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# వసంత నగర్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
యువ శక్తి స్ఫూర్తి దాయకుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం ఓబీసీ మొర్చ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి దేశబత్తుల సుధారవి వసంతనగర్ డివిజన్ ఆరవ ఫేజ్ లో సీనియర్ సిటిజన్ ఆఫీసు వద్ద వివేకానంద స్వామి పూల మాలలు ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి ఇంచార్జీ మాధవరం కాంతారావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ సిటి జన్లు శంకర్రెడ్డి, సుబ్బరాజు, పార్టీ నాయకులు , మెదక కోటేశ్వరరావు, వినోద్, పవన్, రమేష్, నరేష్ చారి, వరప్రసాద్, శివయ్య పంతులు, మల్లేష్, కనకయ్య, రవి కుమార్, కోటి లింగం, సూర్య కుమారి, సులోచన, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ....

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు ఎంపీ ఈటెల రాజేందర్, వద్దేపల్లి రాజేశ్వరరావులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మోతి నగర్ పరిధిలోని పీ.ఆర్. నగర్లో కాలనీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద, భగత్ సింగ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు లు ముఖ్యఅతి తులుగా హాజరై స్వామి వివేకానంద విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం స్వామి వివేకానంద ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ వారు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.
ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సేవలు వెలకట్టలేనివి..

– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రైమరి హెల్త్ సెంటర్ లో ఆశా వర్కర్లకు యూనిఫామ్ చీరలను పంపిణి కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం ఆశా కార్యకర్తలకు డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ అవీస్ అహ్మద్ గార్లతో కలిసి యూనిఫామ్ చీరలను పంపిణీ చేశారు.కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఉన్నత స్థాయిలో నిలుపుటకు తమ వంతు కృషి అందజేయాలని తెలియజేసారు.



కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇంటింటికి తిరుగుతూ కోవిడ్ సోకిన వారికి కిట్ అందజేయడంతో పాటు ప్రజల హెల్త్ ప్రొఫైల్ సేకరించడంలో ఆశ కార్యకర్తలు ధైర్యంగా సేవలందించారని వారిని అభినందించారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, పద్మారావు, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, బస్వరాజ్, ముసలయ్య, మహేందర్ సింగ్, మహేష్ చారీ, ముంతాజ్ బేగం, పిహెచ్సీ నర్స్ శ్యామల, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

మంగళవారం జనవరి 13, 2026

# వక్ఫ్ బోర్డు పాలనపై మసక నీడలా మారిన ప్రశ్నలు..

– రహ్మతాబాద్ దర్గాలో జరుగుతున్నది ఏమిటి?





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నెల్లూరు**
రహ్మతాబాద్ దర్గా భక్తుల విశ్వాసానికి కేంద్రంగా ఉండాల్సిన పవిత్ర స్థలం.కానీ నేడు అదే దర్గా వక్ఫ్ బోర్డు పరిపాలనా వైఫల్యానికి ప్రతీకగా మారుతోందా? అనే సందేహం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. నెల్లూరు జిల్లా ఏఎస్.పేటలోని రహ్మతాబాద్ దర్గాలో వక్ఫ్ బోర్డు నియమించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈవో పాలనపై రోజురోజుకీ ప్రశ్నలు పెరుగుతున్నాయి. ఇది కేవలం కొందరి అభిప్రాయంగా కాకుండా, భక్తులు హైకోర్టు వరకు వెళ్లాల్సిన పరిస్థితి రావడం ద్వారా సమస్య తీవ్రత స్పష్టమవుతోంది. పవిత్ర స్థలంలో అక్రమాల అనుమానాలా? దర్గా ప్రాంగణంలో వసూలు చేస్తున్న డబ్బులకు సరైన రసీదులు లేవని, గదుల అద్దెల విషయంలో ఎలాంటి పారదర్శకత లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆదాయ--వ్యయాలపై స్పష్టమైన లెక్కలు లేవన్న మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇవి చిన్న విషయాలా? లేదా వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో జరుగుతున్న లోపాలకు సంకేతాలా? దర్గా వంటి పవిత్ర స్థలంలో ఈ స్థాయిలో అనుమానాలు తలెత్తడం వక్ఫ్ బోర్డు వ్యవస్థపై తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఈవో హుస్సేన్ గతం నుంచి వర్తమానం వరకూ వివాదాలేనా? ప్రస్తుతం రహ్మతాబాద్ దర్గాలో ఈవో గా కొనసాగుతున్న మహమ్మద్ హుస్సేన్ పేరు కొత్తగా వినిపించడం లేదు. గతంలో గుంటూరు జిల్లా కాకాణిలోని బాజీ బాబా దర్గాలో జూగా పనిచేసిన సమయంలోనూ ఆయనపై ఆరోపణలు వచ్చాయని భక్తులు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 2022లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఒక అధికారిక మెమో జారీ చేసిందన్న విషయం మరింత సంచలనంగా మారుతోంది.
ఆ మెమోలో ప్రకాశం, గుంటూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల్లో కొన్ని బాధ్యతాయుతమైన విధులు అప్పగించకూడదు
అని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఆ ఆదేశాలను పక్కనపెట్టి అదే అధికారిని మళ్లీ అదే జిల్లాల్లో కీలక స్థానాల్లో కొనసాగించడం ఏం సంకేతం ఇస్తోంది? ప్రభుత్వ మెమోలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయా? ప్రభుత్వం జారీ చేసిన మెమోలు సిఫారసులా? లేదా పాటించాల్సిన ఆదేశాలా? ఈ ప్రశ్నకు వక్ఫ్ బోర్డు నుంచి ఇప్పటివరకు స్పష్టమైన సమాధానం లేదు. ప్రభుత్వ ఆదేశాలనే పక్కనపెట్టి అధికారులను కొనసాగిస్తే, వక్ఫ్ పాలనలో నియంత్రణ ఎవరిది అనే సందేహం సహజంగానే తలెత్తుతోంది.

### చైర్మన్ మాటలకూ చర్యలు ఎక్కడ?

ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే పత్రికా కథనాల ప్రకారం వక్ఫ్ బోర్డు చైర్మన్ స్వయంగా రహ్మతాబాద్ దర్గాలో ఈవో వ్యవహారంపై విచారణ జరగాలని వ్యాఖ్యానించారు. ఈవో హుస్సేన్ పై చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు ఆధారాలున్నాయి . అయితే, ఆ వ్యాఖ్యల తర్వాత కూడా చర్యలు ఎక్కడ? బాధ్యత నిర్ధారణ ఎక్కడ? అన్న ప్రశ్నలకు సమాధానాలు మాత్రం కనిపించడం లేదు. ఇంతకీ సమస్య ఇక్కడితో ముగియడం లేదు. ఇదే ఈవో వక్ఫ్ బోర్డు చైర్మన్ కార్యాలయంలో ఓ ఎస్ డి గా నియమితుడవ్వాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ప్రచారం మరింత కలవరపెడుతోంది. గత ఆరోపణలు, ప్రభుత్వ మెమోలు, చైర్మన్ వ్యాఖ్యలు ఉన్నపటికీ ఇలాంటి అధికారికి మరింత శక్తివంతమైన స్థానం ఇవ్వడం సరైనదేనా? అన్న ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.
భక్తులు కోరేది దర్గా పవిత్రత కాపాడాలి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ జరగాలి,పరిపాలనపై ప్రజలకు నమ్మకం కలగాలి
ఇవి సాధారణ డిమాండ్లే. కానీ అవి నెరవేరకపోవడం వక్ఫ్ బోర్డు పనితీరుపై తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది.
పత్రికా కథనాలు, ప్రభుత్వ మెమోలు, చైర్మన్ వ్యాఖ్యలు అన్నీ పక్కన పెట్టి స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరగాల్సిన అవసరం అత్యవసరం. నిజాలు వెలుగులోకి వస్తేనే వక్ఫ్ బోర్డు మీద, దర్గా పరిపాలన మీద ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుంది.
లేకపోతే ఈ ప్రశ్నలు మరింత ఘాటుగా మారడం ఖాయం.

# కన్నుల పండువగా సంక్రాంతి మెగా ముగ్గుల పోటీలు...







– కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
సంక్రాంతి సంబరాలలో భాగంగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్పలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ , రాగం జాగృతి యాదవ్ విచ్చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు చుట్టుపక్కన ప్రాంత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు.
ఈ సందర్భంగా ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురు విజేతలు కృష్ణవేణి, మాధురి, పరమేశ్వరి లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తరఫున నగదు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... సంక్రాంతి సంబరాలను ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
ముగ్గులు మన సంస్కృతికి మరియు కళాత్మకతకు ప్రతిరూపాలు ఇంటి ముందు ముగ్గు వేయడం లక్ష్మీదేవికి ఆహ్వానం పలకడమేనని మన నమ్మకం అని అన్నారు.
మహిళలు తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ముగ్గుల పోటీలు ఒక గొప్ప వేదిక చుక్కల ముగ్గులు గీత ముగ్గులు మరియు రంగురంగుల రంగవల్లులతో నేలంతా కళాఖండంగా మారుతుందన్నారు.
కాలనీ వాసులందరూ కలిసి ఈ పోటీలలో పాల్గొనడం వల్ల సామాజిక సంబంధాలు బలపడతాయని అన్నారు.
సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి మహిళకు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు, కాలనీవాసులకు పోటీ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డు మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, శారదా విద్యానికేతన్ ప్రిన్సిపల్ రోజీ, జడ్జెస్ తరుణం, సురేఖ, జబర్దస్త్ టీం వినోద్, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, మోహన్, సోనీ, శ్రేయ, తన్వి, స్వప్న మహిళా నాయకురాళు చంద్రకళ, భాగ్యలక్ష్మి, కుమారి, జయ, సుధారాణి, జయమ్మ, లక్ష్మి, రోజరాణి, కళ్యాణి, రాములమ్మ, ఫాతిమ, గౌసియా, దేవి, కమల, సబియా, స్వాతి, చారీ, ఎల్లేష్, కుమార్ స్థానికవాసులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్ నరేష్ నగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్లోని రామ్ నరేష్ నగర్ కాలనీలో స్థానిక నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ లోని భారతీయ జనతా పార్టీ నాయకులతో పాటు కాలనీ సభ్యులు హిందుత్వ వాదులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వివేకానంద విగ్రహ దాత అయినటువంటి కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఇవాళ మన హిందుత్వ గొప్పదనం గురించి ప్రపంచ స్థాయిలో స్థాయిలో ఘనంగా చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయన జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు అరుణ్ గారు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, బాబు తో పాటు బాగానే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అంబదాస్, సీనియర్ నాయకులు చారి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రామ్ నరేష్ నగర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్లోని రామ్ నరేష్ నగర్ కాలనీలో స్థానిక నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ లోని భారతీయ జనతా పార్టీ నాయకులతో పాటు కాలనీ సభ్యులు హిందుత్వ వాదులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వివేకానంద విగ్రహ దాత అయినటువంటి కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఇవాళ మన హిందుత్వ గొప్పదనం గురించి ప్రపంచ స్థాయిలో స్థాయిలో ఘనంగా చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయన జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు అరుణ్ గారు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, బాబు తో పాటు బాగానే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అంబదాస్, సీనియర్ నాయకులు చారి, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# స్వామి వివేకానంద ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

– యజ్ఞ ఫౌండషన్ డైరెక్టర్ బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి





**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, జనవరి:12,**
స్వామి వివేకానందను భారతదేశం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని యజ్ఞ ఫౌండషన్ డైరెక్టర్, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలోని జిల్లా గ్రంథలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహానికి యజ్ఞ ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరాయి, పాలకులు పాలనలో ధ్వంసం అయినా భారతదేశం, సంకృతి, సంప్రదాయాలు, అస్థిత్వం పునర్నిర్మాణం జరగాలంటే యువత శక్తి సామర్థ్యం పైనే ఆధారపడి ఉందని తెలిపారు. నవభారత నిర్మాణంలో యువత పాత్రే కీలకం లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి” అంటూ ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద. ఆయన పుట్టినరోజైన జనవరి 12ను ప్రభుత్వం 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. నేడు భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం. ఈ శక్తిని సరైన దిశలో మళ్లించి, దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. వివేకానందుని బోధనలు కేవలం ఆధ్యాత్మికానికే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించేలా ఉంటాయని, మారుమూల గ్రామాల నుండి నగరాల వరకు ఉన్న యువత, ఆధునిక సాంకేతికతతో పాటు వివేకానందు ని ఆశయాలను అంది పుచ్చుకున్నప్పుడే సుసంపన్నమైన భారత్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత తమలోని అంతర్గత శక్తిని నమ్మి, లక్ష్యం కోసం పోరాడితే అసాధ్యమైనది ఏదీ లేదని ఈ రోజు మనకు గుర్తుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రములో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆర్. మాధవి, టి. మోహన్ రెడ్డి, రాఘవేందర్, మైపాల్ రెడ్డి, కేధర్ నాథ్, అశోక్ రెడ్డి, నర్సింలు, ఎన్నికల కన్వీనర్ రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.
బి మాది రెడ్డి పల్లిలో ఘనంగా వేడుకలు...
స్వామి వివేకానంద 163వ జయంతిని సోమవారం నాడు మాదిరెడ్డిపల్లి గ్రామంలో మాదిరెడ్డిపల్లి సర్పంచ్ కిష్టయ్య కాషాయం జెండాని ఎగరవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగ నవాబుపేట మండలం బీజేవైఎం అధ్యక్షులు దగ్గుల శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ ఉక్కు నరాల ఇనుప కండరాల వందమంది యువకులు నాతో వస్తే దేశం రూపురేఖలు మారుస్తానని చెప్పిన వివేకానంద మాటలను నేటి యువత గుర్తు చేసుకోవాలన్నారు. బలము జీవితము బలహీనము మరణము కాబట్టి ప్రతి యువతీ యువకులు ధైర్యంగా నిజాయితీగా పోరాడి సాధించాలన్నారు. ప్రతి భారతీయుడు మాతృభూమి రక్షణ కోసం దేశ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రవికుమార్ ,1వ వార్డ్ మెంబర్ రామకృష్ణ, రవికుమార్, తిరుపతి గౌడ్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ మల్లేశం గౌడ్, కుమార్, రాఘవేందర్ గౌడ్, శివ, సాయికుమార్, గణశ్యం గౌడ్, గ్రామస్తులు, రాజు, రామచంద్ర, చందు, దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, గణేష్, గ్రామ కార్యదర్శి అశోక్, గ్రామ యువకులు గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ మందుబాబులకు షాక్

– అనూహ్యంగా మద్యం ధరలు పెంపు

అమరావతి,జనవరి 12
కొత్త ఏడాది ప్రారంభమైన కొన్ని రోజులకే.. అది కూడా సంక్రాంతి పండగకు కొన్ని గంటల ముందు మందుబాబులకు ఏపీ ఎక్సైజ్ శాఖ గట్టి షాక్ ఇచ్చింది. కొన్ని రకాల మద్యం బాటిల్స్‌పై రూ.10ల ధర పెంచింది. అన్ని సైజుల బాటిళ్లపై రూ.10 పెంచింది. అయితే కొన్ని బాటిళ్లను మాత్రం అందులో నుంచి మినహాయించింది. ఈ మేరకు ఏపీ ఎక్సైజ్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.99 ఇండియన్ మేడ్ ఫారన్ లిక్కర్, బీర్, వైన్, ఆర్‌టీడీలకు ఈ పెంపు వర్తించదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే బార్లపై విధిస్తున్న అదనపు ఏఆర్ఈటీ తొలగింపును అంగీకరిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. బార్లు- షాపుల మధ్య ధరల సమానత్వమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రిటైలర్ మార్జిన్ సుమారు 1శాతం పెంచుతున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో వివరించింది. ఇక ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్, బీర్, వైన్ షాప్‌లకు మార్జిన్‌ను పెంచింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

# ఏటా నారావరిపల్లెలోనే సంక్రాతి సంబరాలు

– సొంతూరుకు చేరుకున్న చంద్రబాబు
– నందమూరి కుటుంబ సభ్యులు కూడా రాక

సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఆయన స్వగ్రామం నారావారిపల్లికి చేరుకున్నారు. రాజధాని అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఆయన స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు జిల్లా ఉన్నతాధికారులతోపాటు స్థానిక నేతలు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఇక ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఈ రోజు ఉదయమే సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ఈ గ్రామానికి చేరుకున్నారు. అలాగే నందమూరి బాలకృష్ణ ఫ్యామిలీ సైతం ఇప్పటికే నారావారిపల్లికి విచ్చేసింది. నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ చిన్న అల్లుడు, విశాఖ ఎంపీ ఎం.భరత్ సైతం నారావారిపల్లికు చేరుకున్నారు. నారా, నందమూరి ఫ్యామిలీలు చేరుకోవడంతో.. సీఎం స్వగ్రామానికి కొత్త శోభ వచ్చింది. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆయన స్వగ్రామంతోపాటు పరిసర గ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగను నారా, నందమూరి ఫ్యామిలీలు ఈ నారావారిపల్లిలో జరుపుకోవడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే.

తెలుగు-వెలుగు
మంగళవారం జనవరి 13, 2026

## వివేకానంద కళాశాలలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 12**
జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ , పీజీ కళాశాలలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చికాగోలో చేసిన ప్రసంగం యావత్ ప్రపంచాన్ని మేల్కొల్పిందని తెలియజేస్తూ యువత దేశ భవిష్యత్తు అని వివేకానందుని ఉపన్యాసాలను సూక్తులను పాటించాలని సూచించారు. స్వామి వివేకానంద తక్కువ కాలం జీవించినప్పటికీ మన దేశ నిర్మాణానికి భవిష్యత్తుకు తన స్ఫూర్తిదాయక ప్రసంగాలతో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివేకానంద పుస్తకాన్ని బహుమతిగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఏసిఓ బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రావణ్ కుమార్, బి. రామేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, డాక్టర్ ఎంఎ. సలీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బి. మహేష్, ఎన్. శ్రీనివాస్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 12**



స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జ్యోతి నగర్ లో ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ , అసెంబ్లీ కన్వీనర్ పెంట శ్రీనివాస్ తో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన గురువు తన ఉపన్యాసంతో జగతిని జాగృతం చేసిన మహా మేధావి భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి , లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకు విస్తమించకండి అని యువతను మేల్కొల్పిన మహా వ్యక్తి అందుకే ఆయన జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవం జరుపుకుంటున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ , అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

– చిత్రపటానికి పూల మాల వేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీవైఎస్ఓ రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

– కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా
– రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 12:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట, కోడిపందాలు, ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు, నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట, కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100అబశ్రీశ్రీకు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడింది తొలి సీఎం కేసీఆర్

– తెలంగాణ ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసింది బీఆర్ఎస్ ప్రభుత్వం
– రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 12:**
తెలంగాణ రాష్ట్ర ఉద్యమ మహానేత తొలి సీఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేశారని, వారి హయాంలోనే మహిళల సంక్షేమం జరిగిందని, ఆడబిడ్డలను కంటికి రెప్పలా కాపాడిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని, రాబోవు కాలంలో కేసీఆర్ పాలన రావాలని సంక్రాంతి పండుగ నాడు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ మహిళామణులంతా ముగ్గులు పెట్టాలని రామగుండం మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని పట్టణం జిఎం కాలనీ మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కెసిఆర్



పాలనలో మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు, పెద ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష నూటపదహార్లు అందించింది కేసీఆర్ అన్నారు. మహిళ సంక్షేమానికి కేసీఆర్ హాయంలోనే జరిగిందన్నారు.
తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ఉద్యమానికి ఈ మహిళ లోకమంతా అండగా నిలిచారని, ముగ్గులతో జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ వాదాన్ని ఎత్తుకున్నారని గుర్తుచేశారు. 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు జరిగింది ఏమీ లేదని రెండు సంవత్సరాలుగా బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు అందించలేకపోయరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారని, కెసిఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరు కోరుకున్నారని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి మహిళలు ముందు జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ ముగ్గులు వేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందించారు. మెదటి బహుమతి పద్మకు రూ.10 వేలు, రెండవ బహుమతి దుర్గం రేణుకకు రూ.5 వేలు, మూడవ బహుమతి దివ్యకు రూ.3 వేలు ముగ్గుల పోటీల్లో పాల్గోన్న 100 మంది మహిళలు చీరాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అందించారు. ఈ కార్యక్రమంలో కౌశిక హరి, మూల విజయ రెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత, సరోజిని, నారాయణదాసు మారుతి, వడ్డెపల్లి శంకర్, అచ్చే వేణు, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, నూతి తిరుపతి, రంగ జ్యోతి, భాను ప్రసాద్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, కిరన్ జీ, నిమ్మరాజుల సాగర్, గుర్రం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం

– అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి
– రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ జనవరి 12**
కరీంనగర్ మార్కెట్ రోడ్డు లోని శ్రీ లక్ష్మీ,పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశం జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం జరిగింది.
ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం మరింత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు ప్రశాంతంగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. రాజకీయాలకు



అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులంతా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.
గతేడాది మాదిరిగానే స్వామివారి సేవకు ముందుకు వచ్చి విరాళాలు సమర్పిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు.
భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు.
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆలయ అధికారులతో వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్వామివారి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ పరిసరాల్లో శానిటేషన్, క్లీనింగ్ సమస్యలు రాకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు దాతలు బ్రహ్మోత్సవాల నిర్వాహణకు విరాళాలను ప్రకటించారు.సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఏసీపి వెంకటస్వామి, ఈవో సుధాకర్ పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

– బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి
– జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్
– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అధికారులతో సమీక్ష
– భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అధికారులను ఆదేశించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వేములవాడ పట్టణానికి సోమవారం రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిథి గృహంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ





రుత్విక్ సాయి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వివిధ పథకాలు, అట్రాసిటీ కేసులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జ్ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? మెనూ, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం పై ఆరా తీశారు. కులాంతర వివాహాలకు ఇటీవల ఇద్దరికి రూ. 2 లక్షల 50 వేల ఫిక్స్ బాండ్ లు అందజేశామని, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి కింద ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొకరికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ. 1కోటి 80 లక్షలు లబ్ధిదారులకు అందించామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని ఎస్సీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నామని, కాస్మోటిక్ చార్జెస్, యూనిఫాం, బుక్స్ అందిస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాం చందర్ భీమేశ్వర ఆలయానికి చేరుకోగా, అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి రాంచందర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో స్వామివారి లడ్డు ప్రసాదాలు అందజేశారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఇన్చార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

– హుజురాబాద్ మున్సిపల్ పై బిజెపి జెండా ఎగరడం ఖాయం
– బిజెపి సీనియర్ నాయకులు పల్లెని దేవేందర్ రావు

**తెలుగు వెలుగు–హుజురాబాద్:**
హుజురాబాద్ సమగ్ర అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు పల్లెని దేవేందర్ రావు అన్నారు. హుజురాబాద్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ లో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. హుజురాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ఎన్నో



అవకాశాలు ఉన్నప్పటికీ గత పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. మోడల్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా రూపొందిస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. కోతుల బెడదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. హుజరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి క్రీడాకారులున్నప్పటికీ మినీ స్టేడియం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. హుజురాబాద్ లో ఆధునిక హంగులతో గ్రంథలయాన్ని ఏర్పాటు చేస్తే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఘన సన్మానం

**– రామగుండం ఫౌండేషన్ టీం ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ**
**– నిరుపేద వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన హరీష్ రెడ్డి**
**– మా తల్లి ఆలోచనకు వాస్తవ రూపమే వీహెచ్ఆర్ ఫౌండేషన్ : వ్యాళ్ల హరీష్ రెడ్డి**




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 12:**
వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి స్థానిక రామగుండం నియోజకవర్గ వీహెచ్ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి వారిని ఘనంగా సన్మానించారు, వారి ఫౌండేషన్ సేవలకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంను ఉద్దేశించి సిగిరి రాము మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హరీష్ రెడ్డి దయాగుణంతో ఎంతో మంది నిరుపేదలకు, నిరుపేద విద్యార్థులకు, మహిళలకు, వృద్ధులకు, రోగులకు, కార్మికులకు, రైతులకు, ఇలా అన్ని వర్గాల ప్రజలకు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా తోచిన సాయాన్ని అందిస్తూ ఒస్తున్నాడు.. ఇన్ని సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రతి నిరుపేద కుటుంబానికి పెద్ద కొడుకు అయి కష్టంలో నష్టంలో నేనున్న అంటూ ముందుండే గొప్ప వ్యక్తిగా హరీష్ రెడ్డి రామగుండం నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించుకున్నారూ
ఇంత మంచి మనసున్న వ్యక్తి వ్యక్తిత్వాని గౌరవించుకోవడం, ఆయనకున్న సేవా గుణంకి ఇచ్చే గొప్ప గౌరవంగా భావిస్తున్నాం అని రామగుండం నియోజకవర్గం లోని, ఫౌండేషన్ ద్వారా సాయం పొందిన వారు ,హరీష్ రెడ్డి అభిమానులు, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషుల సమక్షంలో హరీష్ రెడ్డి సేవకు కృతజ్ఞతలు చెబుతూ వారిని సన్మానించుకోవడం, సంతోషంగా ఉందని అదేవిధంగా భవిష్యత్తులో రామగుండం నియోజకవర్గంలో వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఇంకా సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని, హరీష్ రెడ్డి దిశ నిర్దేశంలో తప్పకుండా ప్రతి నిరుపేద కుటుంబానికి కష్టంలో మేమున్నాం అంటూ ఫౌండేషన్ ఆసరాగా నిలుస్తుందని వారు తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ ఫౌండర్ వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అతి చిన్న వయసులోనే విదేశాలకు వెళ్లి సరైన జీవనాన్ని గడిపి ఒక వృత్తిలో నిబద్ధతతో పనిచేసి విజయాన్ని సాధించుకొని తను సాధించిన విజయంతో సంపాదించుకున్న సంపదనను పదిమందికి తనకు తోచిన విధంగా ఖర్చు పెట్టాలని ప్రతి ఒక్కరి కష్టాల్లో నేనున్నా అంటూ సాయాన్ని అందించాలని ఉద్దేశంతో మా అమ్మగారి ఆలోచనలకు కార్యరూపం ఇస్తూ వీహెచ్ఆర్ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని, మనం కష్టపడి సంపాదించుకున్న పేరు, డబ్బు, హోదా, ప్రతిదీ నలుగురికి పంచినప్పుడే ఆ విజయానికి ఒక అర్థం పరమార్థం ఉంటుందని మా అమ్మగారు నాతో అన్నారని, ఇలా అమ్మగారి ఆలోచన నుంచి వచ్చినదే వీహెచర్ ఫౌండేషన్ అని ద్వారా ప్రజలకు సేవ చేయాలని సంకల్పం తీసుకున్నానన్నారు. అదే విధంగా గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో నాకు తోచిన సహాయం చేస్తూ వెళుతున్నాను, అన్ని దానాలలో కెల్లా విద్యా దానం చాలా గొప్పదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశా నిర్దేశంలో ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించానని అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో నిరుపేద వైద్య విద్యార్థి మేకల డార్విన్ కి ప్రతి సంవత్సరం ఆయన వ్యక్తిగత ఖర్చులు మొత్తం చూసుకుంటూ వస్తున్నానని ఈ సంవత్సరం కూడా అదే విధంగా తన ఖర్చుల నిమిత్తం రూ.36 వేలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈసేవా కార్యక్రమాలు, అలాగే నా రాజకీయ జీవితం రెండు నాకు రెండు కళ్ళని, ఫౌండేషన్ ద్వారా చేసే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంటానని ఆ భగవంతుడు పదిమందికి సాయం చేసే మంచి ఉన్నతమైన స్థితిని ఎప్పటికీ నాకు ప్రసాదించాలని ఆయన ఆ భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు ఇన్ని సంవత్సరాలుగా నేను అమెరికాలో ఉన్నా కూడా గత నాలుగు సంవత్సరాలుగా నా ఫౌండేషన్ ఆక్టివిటీస్ ద్వారా నన్ను ప్రతి ఒక్క నిరుపేద గడపగడపకు తీసుకెళ్లిన నా ఫౌండేషన్ కు సంబంధించిన టీం సభ్యులందరికీ అదే విధంగా ఫౌండేషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సిగిరి రాముకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అయిత శివ, ఎన్వి రమణారెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, అనుముల కళావతి, పోలాడి శ్రీనివాసరావు, పర్స స్వాతి, దుర్గాప్రసాద్, కొండ సురేష్ పోయిల రవి, రాజు, దొమ్మేటి శేఖర్ లతో పాటు ఫౌండేషన్ సభ్యులు మోలుగురి శ్యామ్, దాడి తిరుమల్, యుగేందర్, ప్రవీణ్, బోడిగి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన

**– వెలిచాల రాజేందర్ రావు.**




**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 12**
హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు రాజేందర్ రావును శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాజేందర్ రావు మంత్రులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మరింత కష్టపడి పనిచేయాలనీ, కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని రాజేందర్ రావుకు సూచించారు. కరీంనగర్లో వార్డు వార్డునా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో సమస్యల పరిష్కారానికి రాజేందర్రావు ప్రత్యేక దృష్టి పెట్టాలని నిధుల మంజూరుకు సంబంధించి కృషి చేస్తామన్నారు. అందరం కలిసి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేద్దామని మంత్రులు పేర్కొన్నారు. కరీంనగర్లో సమస్యలు పరిష్కరిస్తూనే మరోవైపు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనీ ఇందుకు అధికారులతో నిత్యం టచ్ లో ఉండాలనీ మంత్రులు వెలిచాల రాజేందర్రావుకు సూచించారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రాజేందర్రావు తెలిపారు. నాయకులందరితో కలిసి సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అధిష్టానం పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక కాంగ్రెస్ నేతల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అంటే కరీంనగర్ గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దుతామని రాజేందర్రావు పేర్కొన్నారు.

ఘన స్వాగతం.

భారీ ర్యాలీకి ఏర్పాట్లు.

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా మంగళవారం కరీంనగర్ కు రానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిచాల అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం ఉదయం 11 గంటలకు అల్గునూరు చౌరస్తాలో రాజేందర్రావుకు ఘన స్వాగతం పలకనున్నారు. అనంతరం పెద్ద ఎత్తున మోటార్ సైకిల్లు, కార్లు ఇతర వాహనాలతో ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు అలుగునూర్ చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా మీదుగా డిసిసి కార్యాలయం వరకు ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా గీత భవన్ చౌరస్తాలో స్వాగత కార్యక్రమం ఉంటుంది. కరీంనగర్ పట్టణంతోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్రావు ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సన్నిహితులు, వెలిచాల అభిమానులు సర్పంచులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.

# స్వామి వివేకానంద విగ్రహానికి

**– ఘనంగా నివాళులు అర్పించిన జాడి బాల్రెడ్డి**



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 12**
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాలారెడ్డి మాట్లాడుతూ యువకులకు వివేకానంద స్వామి ఆదర్శం అని యువత చేతుల్లో దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువకులు ఉక్కు సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వామి వివేకానంద ను పూర్తిగా తీసుకొని ప్రపంచంలో అన్ని దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివృద్ధిలో ముందుకు వెళుతున్నారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దపల్లి జితేందర్, బండ రమణారెడ్డి, రాపర్తి ప్రసాద్, ఇన్చార్జిలు చానకొండ వాసు, పొన్నాల రాము, పర్వతం మల్లేశం, సుధాకర్ పటేల్, గోదరి నరేష్ ,నేలకొండ ప్రసన్న, ప్రకాష్, ఉప్పరపల్లి శ్రీనివాస్ ,గుండారపు సంపత్ ,విష్ణు, ప్రసాద్ రావు, రాగి సత్యనారాయణ ,లాలమురళి, జాడి అశోక్, అన్నాజీ ,వినీత్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్టిపిసిలో ముగిసిన జెమ్ శిక్షణ

**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 12:**







జెమ్ విద్యార్థుల కోసం నిర్వహించిన శీతాకాల శిక్షణా కార్యక్రమం ముగింపు వేడుక ఎన్టిపిసి పిటిఎస్‌లోని కాకతీయ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈడి చందన్ కుమార్ సామంత, దీప్తి మహిళా సాహితీ అధ్యక్షురాలు రాఖీ సామంత జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఎన్టిపిసి గీతాన్ని ఆలపించారు. హెచ్ఆర్ హెడ్ బిజోయ్ కుమార్ సిక్దర్ ప్రసంగించారు. విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ, సంపూర్ణ అభివృద్ధిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. జెమ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో తాము నేర్చుకున్న విషయాలను, సృజనాత్మకతను ప్రదర్శిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినందుకు గుర్తింపుగా వారికి ధృవపత్రాలు పంపిణీ చేశారు. జెమ్ శిక్షణ ముగింపు సందర్భంగా డిజిఎం(హెచ్ఆర్) ప్రవీణ్ కుమార్ చౌదరి వందన సమర్పణ చేశారు.

# జమ్మికుంట పత్తి మార్కెట్‌కు వరుసగా ఐదు రోజుల సెలవులు

**– రైతులు, వ్యాపారులు ముందస్తు ప్రణాళిక చేసుకోవాలి**
**– జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న -- సదానందం**




**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట, జనవరి 12**
భోగి, సంక్రాంతి, కనుమ వంటి ముఖ్యమైన పండుగల సందర్భంగా రైతులు, వ్యాపారులు, మార్కెట్ కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి పండుగలను ఆనందంగా జరుపుకునే ఉద్దేశ్యంతో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జమ్మికుంట పత్తి మార్కెట్‌కు వరుసగా ఐదు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న -- సదానందం ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ సెలవులతో పాటు, వారాంతపు సెలవులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకువచ్చి ఇబ్బందులు పడకుండా, ముందుగానే స్పష్టమైన సమాచారం అందించడమే ఈ ప్రకటన యొక్క ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

సెలవుల వివరాలు ఇలా ఉన్నాయి:
జనవరి 14, 2026 -- బుధవారము
భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు
జనవరి 15, 2026 -- గురువారము
సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు
జనవరి 16, 2026 -- శుక్రవారము
కనుమ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు
జనవరి 17, 2026 -- శనివారము
వారాంతపు సెలవు
జనవరి 18, 2026 -- ఆదివారము
సాధారణ సెలవు ఈ విధంగా బుధవారము నుండి ఆదివారము వరకు వరుసగా ఐదు రోజుల పాటు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డు పూర్తిగా మూసివేయబడుతుందని చైర్‌పర్సన్ తెలిపారు. ఈ కాలంలో ఎలాంటి క్రయవిక్రయాలు, వేలాలు, తూకాలు నిర్వహించబడవని స్పష్టం చేశారు.

రైతులకు ముఖ్యమైన సూచనలు
ఈ సెలవుల నేపథ్యంలో రైతు సోదరులు తమ పత్తి సహా ఇతర వ్యవసాయ ఉత్పత్తులను పై పేర్కొన్న తేదీలలో మార్కెట్ యార్డుకు తరలించవద్దని మార్కెట్ కమిటీ విజ్ఞప్తి చేసింది. అనవసర రవాణా ఖర్చులు, సమయ నష్టాన్ని నివారించేందుకు రైతులు ముందస్తు ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అలాగే దూర ప్రాంతాల నుండి వచ్చే రైతులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా గమనించాలని తెలిపారు.

తిరిగి మార్కెట్ పునఃప్రారంభం
సెలవుల అనంతరం జనవరి 19, 2026 (సోమవారము) రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యథవిధిగా పునఃప్రారంభమవుతుందని వెల్లడించారు. ఆ రోజు నుండి మార్కెట్‌లో క్రయవిక్రయాలు, వేలాలు, ఇతర కార్యకలాపాలు సాధారణంగా కొనసాగుతాయని తెలిపారు.

పండుగల సందర్భంగా రైతులు, వ్యాపారులు, హమాలీలు, మార్కెట్ సిబ్బంది అందరూ సుఖసంతోషాలతో పండుగలను జరుపుకోవాలని, తిరిగి మార్కెట్ ప్రారంభమైన అనంతరం సమన్వయంతో పని చేసి జమ్మికుంట మార్కెట్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న -- సదానందం ఆకాంక్షించారు.

# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

**– డ్రోన్ తో పిచికారి**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం 3వ వార్డులో అంజయ్య అనే రైతు తన వరి పొలంలో నానో యూరియా పిచికారి డ్రోన్ తో చేపట్టారు. ఈ సందర్భంగా వేములవాడ వ్యవసాయ అధికారులు నానో యూరియా పిచికారిపై సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. 500 మిల్లీలీటర్ల నానో యూరియాను ఎకర వరికి పిచికారి చేయవచ్చని,ఈ పిచికారిలో పురుగుమందులను కలుపుకొని చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. దీనివల్ల సమయం, కూలీల కొరతతో పాటు ఆర్థిక భారం తగ్గుతుందని, రైతులందరూ నానో యూరియా వాడుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతులు అంజయ్య,కూరగాయల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# సీడీపీఓ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఐసీడీఎస్ సీడీపీఓ భవనాన్ని సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

# సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరికి 'రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం' ఘన ప్రదానం

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ / హైదరాబాద్, జనవరి :12**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరి పత్రికా రంగంలో గత మూడు దశాబ్దాలుగా (30 సంవత్సరాలు) అందిస్తున్న విశిష్ట, నిస్వార్థ, ప్రజాహిత సేవలకు గాను ప్రతిష్ఠాత్మకమైన లి'రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం'లిను ఘనంగా అందుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్థంభంగా భావించే జర్నలిజాన్ని తన జీవిత లక్ష్యంగా చేసుకుని, సమాజంలో మార్పు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేయడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.
పత్రికా రంగంలో అడుగుపెట్టిన నాటి నుంచి ప్రజల సమస్యలపై గళమెత్తుతూ, అన్యాయాలకు ఎదురు నిలబడి, నిజాయితీతో కూడిన వార్తా కథనాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మండల యాదగిరి, జర్నలిజాన్ని వృత్తిగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామీణ సమస్యల నుంచి పట్టణ సమస్యల వరకు, రైతుల నుంచి కార్మికుల వరకు, అణగారిన వర్గాల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రతి ఒక్కరి గొంతుకగా మారి ఆయన చేసిన సేవలు సమాజంలో విశేష ప్రభావం చూపాయి.
మండల యాదగిరి సేవలను గుర్తించిన మానవ విలువల



పరిరక్షణ సేవా సంస్థ ఈ రాష్ట్రస్థాయి అవార్డుకు ఆయనను ఎంపిక చేసింది. ఈ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఈ పురస్కార ప్రదాన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.
హైదరాబాద్ నగరంలోని ప్రతిష్ఠాత్మకమైన రవీంద్ర భారతి మెయిన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయి ప్రముఖులతో కళకళలాడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ నిర్వాహకులు, అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకటరమణరావు, డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ప్రముఖ ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్, దైవజ్ఞ శర్మ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మండల యాదగిరిని శాలువాతో ఘనంగా సత్కరించి, స్మారక చిహ్నంతో పాటు సర్వోత్తమ సేవ పురస్కారంను అందజేశారు. సభలో పాల్గొన్న ప్రముఖులు ఆయన సేవలను కొనియాడుతూ దీర్ఘకాలంగా ప్రజాసేవలో ఆయన పోషిస్తున్న పాత్రను ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ మండల యాదగిరి జర్నలిజం ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. వృత్తి పరంగా ఎన్నో ఒడిదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు, ఒత్తిడులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా నిజం, న్యాయం, ప్రజాహితం అనే సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగారని తెలిపారు. స్వార్థరహిత సేవా దృక్పథంతో వార్తా రంగంలో కొనసాగుతున్న ఆయన ప్రయాణం యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.
మానవ విలువలు క్రమంగా తగ్గిపోతున్న నేటి సమాజంలో, మండల యాదగిరి లాంటి జర్నలిస్టులు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో, సమాజంలో ఉన్న లోపాలను ఎత్తిచూపడంలో ఆయన పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇవ్వడం ద్వారా జర్నలిజానికి గౌరవం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.
అలాగే, పత్రికా రంగంలో పాతికేళ్లకు పైగా సేవలందిస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని, జీవనోపాధి భద్రత, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఈ సందర్భంగా పలువురు అతిథులు ప్రభుత్వానికి సూచించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.
చివరగా మండల యాదగిరి మాట్లాడుతూౌ
ఈ పురస్కారం తన వ్యక్తిగత కృషికి మాత్రమే కాకుండా, నిజాయితీగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవార్డుకు ఎంపిక చేసిన మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థకు, ప్రజాకవి నాగుల సత్యం గౌడ్‌కు, కార్యక్రమ నిర్వాహకులకు, ముఖ్య అతిథులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, జర్నలిజం ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.
మండల యాదగిరి ఇలాగే జర్నలిస్టుగా మరిన్ని సంవత్సరాలు సేవలందించి, ప్రజలు−−ప్రభుత్వం నుంచి మరెన్నో గుర్తింపులు, అవార్డులు, సత్కారాలు పొందాలని సభికులు ఆకాంక్షించారు.

## అప్రమత్తంగా ఉండండి..."మీ జాగ్రత్తే... మీ ఇంటికి ఉత్తమ రక్షణ."

- ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకి, డయల్ 100కి సమాచారం అందించాలి
- ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 12:**
సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో గోదావరిఖని వన్ టౌన్ పరిధి ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు. మీ విలువైన వస్తువులను భద్రపరచండి, పండుగలను సురక్షితంగా జరుపుకోండి. మీ ఇళ్లు సురక్షితంగా ఉన్నప్పుడే పండుగ ప్రయాణాలు సురక్షితం అన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండనీ, బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలని, సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్




సెన్సర్ను ఏర్పాటు చేసుకోవడం మంచిదనీ, తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని, మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండనీ, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్, చెట్లకు లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను, వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలన్నారు. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, 1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయనీ, అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుందని, ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చనీ, సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలని, ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలని, ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదన్నారు. మీమీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండని, ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీఐ తెలిపారు.

## ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వండి ఎండి సలీం పాషా

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 12**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనను నియమించాల్సిందిగా కోరుతూ ఎండీ సలీం టీపీసీసీ సమన్వయకర్త గౌస్



పాషా కి అధికారికంగా అప్లికేషన్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా ఎండీ సలీం మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల సభ్యుడిగా కొనసాగుతూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డానని తెలిపారు. పార్టీ చేపట్టిన ప్రతి ఉద్యమంలో, కార్యక్రమాల్లో, ఎన్నికల ప్రచారాల్లో ముందుండి పనిచేశానని, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా తన రాజకీయ ప్రయాణం సాగిందని వివరించారు.
కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన తన సేవలను గుర్తించి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని టీపీసీసీ సమన్వయకర్త గౌస్ పాషా కి సవినయంగా వినతి పత్రం అందజేశానని తెలిపారు.
పట్టణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, మైనార్టీలు, అన్ని వర్గాలను పార్టీలో చురుకుగా భాగస్వాములుగా మార్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎండీ సలీం అభ్యర్థనకు మద్దతు తెలిపారు. పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.
జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, అలాంటి బాధ్యతను ఎండీ సలీం సమర్థంగా నిర్వహించగలరనే విశ్వాసాన్ని కార్యకర్తలు వ్యక్తం చేశారు.

## నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు సామాజిక బాధ్యత

- ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు అమలు చేయాలి
- ప్రతి బంక్ లో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే
- రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా అవగాహన

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
ప్రతి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులతో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 290 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులేకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, బంక్ లలో పని చేసే సిబ్బందికి ఈ సమాచారం చేరవేసి పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ ప్రతి బంక్ యజమానులు తమ బంక్ లో నో హెల్మెట్ .. నో పెట్రోల్ ఫ్లెక్సీలు రెండు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, పౌర సరఫరాల అధికారి చంద్ర ప్రకాశ్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపిన ఇంచార్జ్

– తాసిల్దార్ శ్రీకాంత్ ఆర్ఐ నర్సింగ్ యాదవ్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 12**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంతహసీల్దార్ కార్యాలయ ఇంచార్జి తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ ఇన్చార్జ్ శ్రీకాంత్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ బ్లా మాట్లాడుతూ యెల్దుర్తి మండలములో గల అందరు ప్రజలకు తెలియచేయునది ఏమనగా ప్రతి సోమవారం రోజున తహసీల్దార్ కార్యాలయం నందున ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు ప్రజావాణి నిర్వహించబడునని ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని భూమిఉన్న రైతులకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న నేరుగా ప్రతి సోమవారం తాసిల్దార్ కార్యాలయం కు వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే పరిష్కారం చేసే విధంగానే తాము వెల్దుర్తి మండల రైతుల సదా సేవలోని ఉంటామని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొనగలరని తెలియచేయనైనది ప్రజావాణి కార్యక్రమం లో మండలమునకు సంబదించిన అధికారులు పాల్గొంటారు.

## వెల్దుర్తి మండల మాజీ వైస్ఎంపీపీ సుధాకర్ గౌడ్ తనయుడు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆవుల రాజిరెడ్డి

– జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 12**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జనవరి 3వ తారీకు నాడు వెల్దుర్తి మండల వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్ తనయుడు మరణం చెందిన సంఘటన కుటుంబ సభ్యులను గ్రామ ప్రజలను ఎంతో కంటతడి పెట్టించి నా సంఘటన జీవించుకోలేని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సోమవారం నాడు దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ



ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి వెల్దుర్తి మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ నాలాచెరువు శేఖ గౌడ్ జగ్గా శంకర్ గౌడ్ లక్ష్మయ్య సతేందర్ రెడ్డి కుక్కునూరు వెంకట్ రెడ్డి వెల్దుర్తి సొసైటీ మాజీ డైరెక్టర్ కిష్టగౌడ్ శేరిలా సర్పంచ్ వెల్దుర్తి మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ హఠాత్ మరణం కుటుంబ సభ్యులకు అందరికీ తీరని లోటని జన్మను ఎత్తిన ప్రతి జీవి మరణం తప్పదని ఎప్పుడూ ఒకసారి మానవ జన్మ ఎత్తిన ప్రతి మానవుడు మరణం ఎలా సంభవిస్తుందో మృత్యువు ఈ రకంగా వస్తుందో చెప్పలేమని వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తనయుడు మృతి వార్త విన్న తాను జీర్ణించుకోలేకపోయామని వెల్దుర్తి వైస్ ఎంపీపీ అందరితో ఆప్యాయతంగా అనురాగాలతో అతను ఉన్న ఆయనకు జీవితంలో మర్చిపోలేని తానేవాడు మరణ సంఘటనని పోయే వారి వెంట మనము పోలేమని ఉన్న వారం అందరం సుఖశాంతులతో భగవంతుని దయ కృప దీవెనలతో సంతోష సుఖాలతో ఉండాలని ఆయనకు ధైర్యం చెప్పారు అంగడిపేట సుధాకర్ గౌడ్ తనయుడి ఆత్మ ఈ లోకాన ఉన్న అతని ఆత్మకు శాంతి చేకూరాలని సకల దేవతలను వేడుకుంటున్నామని వారు తెలియజేశారు

తెలుగు-వెలుగు
మంగళవారం జనవరి 13, 2026

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 12
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో భారత యువతకు దిశానిర్దేశం చేసిన మహానీయుడు, యుగప్రవర్తకుడు స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, దేశభక్తి భావాలతో ఉత్సాహంగా సాగింది.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వామి వివేకానంద బోధనలు, ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ సభను నిర్వహించారు. గ్రామంలోని యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ఆయన



రచించిన పుస్తకాలు, ఉపన్యాసాలు చదవాలని సూచించారు.

నేటి యువత సెల్‌ఫోన్ మాయలో పడి చీటింగులు, చాటింగులతో విలువైన సమయాన్ని వృథ చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే స్వామి వివేకానంద బోధించిన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. యువత సన్మార్గంలో నడిచి విద్యతో పాటు విలువలను కూడా సంపాదించుకోవాలని, అప్పుడే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.

అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపకులు, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారతదేశ యువశక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన మహానీయుడని పేర్కొన్నారు. ఆయన బోధనలు గ్రామీణ ప్రాంత యువతకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో అమ్మ ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, యువత, సంస్కృతి పరిరక్షణకు సంబంధించి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, ఫౌండేషన్ సభ్యులు గంధం సుమన్, దూలం నరేష్, మోరే మహేష్, రాయనవేని సమ్మయ్యతో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వామి వివేకానంద బోధనలను తమ జీవితంలో అమలు చేయాలని పాల్గొన్న యువత ప్రతిజ్ఞ చేశారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలతో మల్లారెడ్డిపల్లి గ్రామం దేశభక్తి, ఆధ్యాత్మిక భావాలతో మార్మోగింది. ఈ కార్యక్రమం యువతలో ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ బండ నవీన్ కుటుంబానికి పరామర్శ





**– చిన్నారి సహస్ర మృతి కుటుంబానికి తీరని లోటు: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**మహేశ్వరం:కందుకూరు. జనవరి 12 తెలుగు వెలుగు ప్రతినిధి.**
మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం లేమూరు గ్రామానికి చెందిన ఎ6 సీనియర్ జర్నలిస్ట్, తీన్మార్ యాంకర్ బండ నవీన్ కుమార్తె చిన్నారి బండ సహస్ర క్యాన్సర్ మహమ్మారి బారిన పడి మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఈరోజు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నవీన్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆమె, ఈ కష్టకాలంలో ధైర్యం కోల్పోవద్దని, పార్టీ తరఫున మరియు వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎంతో భవిష్యత్ ఉన్న చిన్నారి అకాల మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా, సమాజానికే తీరని లోటని ఆమె పేర్కొన్నారు.

చిన్నారి సహస్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని దేవుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కుటుంబానికి సంతాపం తెలిపారు.

# ఈ దేశాన్ని మార్చేది -- ఈ సమాజాన్ని నడిపేది యువతే : ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 12**
జమ్మికుంట పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో మహానీయుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానందుడు 1863 జనవరి 12వ తేదీన జన్మించారని, అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మికత వైపు ఆకర్షితుడై శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యుడిగా చేరి సన్యాసం స్వీకరించారని గుర్తు చేశారు. భారతదేశపు గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు స్వామి



వివేకానందుడని అన్నారు.

చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సభలో స్వామి వివేకానందుడు చేసిన ప్రసంగం ప్రపంచాన్ని భారతీయ సంస్కృతి వైపు ఆకర్షించిందని, ఆయన పలికిన మాటలు అక్కడున్న ప్రజల హృదయాలను మేల్కొలిపాయని అన్నారు. ఆ రోజు నుంచే ప్రపంచ దేశాలు భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను గౌరవంగా చూస్తున్నాయని పేర్కొన్నారు.

"ఈ దేశాన్ని మార్చేది యువతే ఈ సమాజాన్ని నడిపేది యువతే" అని వందేళ్ల క్రితమే ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని అజయ్ అన్నారు. "లేచి రండి యువకులారా లక్ష్యం చేరేవరకు ఆగకండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. విద్యార్థి అంటే పుస్తకాలకు మాత్రమే పరిమితమైన వాడు కాదని, దేశ భవిష్యత్తును మోసే యోధుడని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారని గుర్తు చేశారు.

కానీ నేడు విద్య ఒక వ్యాపారంగా మారిందని, యువతను దారి తప్పించే శక్తులు పెరుగుతున్నాయని, జాతీయ భావనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో స్వామి వివేకానంద భావజాలంతో, దేశభక్తితో విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మాత్రమే అని స్పష్టం చేశారు.

"ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులను ఇస్తే ఈ ప్రపంచాన్ని మార్చేస్తాను" అని స్వామి వివేకానందుడు చెప్పిన మాటలను ప్రతి యువకుడు స్ఫూర్తిగా తీసుకోవాలని అజయ్ పిలుపునిచ్చారు. నేడు విద్యార్థి పరిషత్ వేలాది మంది విద్యార్థులతో కలిసి సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

నాగర్‌కర్నూల్ నడిబొడ్డున నుండి సంకల్పం తీసుకొని ప్రతి పల్లెకు, ప్రతి గుండెకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు చేరేలా పనిచేయాలని అన్నారు. దేశంలో ఉన్న ప్రతి విద్యార్థి స్వామి వివేకానందుని జీవిత చరిత్రను తెలుసుకొని, ఆయన అడుగుజాడల్లో నడిచి దేశం కోసం, సమాజం కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పాలిక నిరూప్, నాయకులు భోగం శశాంక్, అనిల్, ఎస్.కే. ఆరిఫ్, చల్లూరి రోహిత్, హైమద్ తదితర నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో జాతీయ భావనను, దేశభక్తిని మరింత బలపరిచిందని పాల్గొన్న వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# యువశక్తి అవార్డుల ప్రధానోత్సవం



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 12:**
రామగుండం రిక్రియేషన్ క్లబ్ వారు మొట్టమొదటిసారిగా యువ శక్తిని ప్రోత్సహించేందుకు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సోమవారం 22 మంది యువతకు యువశక్తి అవార్డులను ప్రధానం చేశారు. గోదావరిఖని పట్టణంలోని రెయిన్ బో స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు పాల్గొని యువత ఈ దేశానికి భవిత అని వారు ఉన్నత లక్ష్యాలతో జీవించాలని, భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో గర్వించే దేశంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న విద్యార్థులు రాహుల్, ముకుల్, పాల్సన్ రాజ్, అదేవిధంగా వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో రాణించిన యువతను సన్మానించి, సత్కరించి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ పుప్పాల విక్రమసింహారావు, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు నిట్టూరి జీవన్ బాబు, కల్చరల్ సెక్రెటరీ చుందుపట్ల తిరుపతిరెడ్డి, రెయిన్ బో స్కూల్ అధినేత పిఎస్.అమరేందర్, సభ్యులు చింతల రాజిరెడ్డ, జగన్మోహన్ రెడ్డి, కోమురవెల్లి సుధాకర్, మారుపాక రాజేంద్రకుమార్ తదితరులతో పాటు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపల్ రెడ్డి

**– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎండి సాహెబ్ హుషేన్ కు అవకాశం ఇవ్వండి**

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక జనవరి 12**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎక్కటి రఘపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎండి సాహెబ్ హుస్సేన్ ఎన్నిక కోసం పార్టీ అబ్జర్వర్స్ కు దరఖాస్తు చేయడం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనను నియమించాల్సిందిగా కోరుతూ
టీపీసీసీ సమన్వయకర్త గౌస్ పాషా కి అధికారికంగా అప్లికేషన్‌ను సమర్పించారు.



ఈ సందర్భంగా ఎక్కటి రఘుపల్ రెడ్డి మాట్లాడుతూ
తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడ్డానని తెలిపారు. పార్టీ చేపట్టిన ప్రతి ఉద్యమంలో, కార్యక్రమాల్లో, ఎన్నికల ప్రచారాల్లో ముందుండి పనిచేశానని, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా తన రాజకీయ ప్రయాణం సాగిందని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసిన తన సేవలను గుర్తించి,వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని టీపీసీసీ సమన్వయకర్త గౌస్ పాషా కి సవినయంగా వినతి పత్రం అందజేశానని తెలిపారు. పట్టణ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాలను పార్టీలో చురుకుగా భాగస్వాములుగా మార్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎక్కటి రఘుపల్ రెడ్డి అభ్యర్థనకు మద్దతు తెలిపారు. పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, అలాంటి బాధ్యతను తో ఎక్కటి రఘుపల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సాహెబ్ హుసేన్ కలిసి సమర్థంగా పార్టీ కర్తవ్యం నిర్వహించగలుగుతామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# మకర సంక్రాంతిపైనా వివాదం

పండగల తేదీలపై ఏటా కొన్ని విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఏ రోజు ఏ పండగ అన్నది వివాదాలకు దారితీస్తోంది. తాజాగా సంక్రాంతి పర్వదినంపైనా కొంత చర్చ మొదలయ్యింది. మకర సంక్రాంతి.. ఏడాదిలో వచ్చే తొలి పండగే కాదు. అతి పెద్ద పండగల్లో ఇది కూడా ఒకటి. ఈ ఏడాది ఈ మకర సంక్రాంతి పండగ జనవరి 14 లేదా 15వ తేదీన జరుపుకోవాలా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. అదీకాక చాంద్రమానం ప్రకారం ఏడాదిలో దాదాపు అన్ని పండగలు జరుపుకుంటాం. కానీ సౌరమానం ఆధారంగా సంక్రాంతిని జరుపుకుంటాం. ఇంకా చెప్పాలంటే.. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర ఘడియలనే మకర సంక్రాంతిగా అంతా పరిగణిస్తారు. ఈ ఏడాది 14వ తేదీన పవిత్ర స్నానాలు, దానధర్మాలు, సూర్య ఆరాధన చేయాలని పండితులు స్పష్టం చేస్తున్నారు.

కొన్ని సంప్రదాయ పంచాంగాలు సూర్యోదయం ఆధారంగా నియమాలను అనుసరిస్తాయి. సూర్యుడు సాయంత్రం చాలా ఆలస్యంగా లేదా సూర్యాస్తమయం తర్వాత మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. దాంతో పండగ మరుసటి రోజు జరుపుకుంటారు. కానీ ఈ ఏడాది జనవరి 14వ తేదీ మధ్యాహ్నమే ఈ మార్పు జరుగుతుంది. దాంతో ఈ పండగ బుధవారం అంటే.. జనవరి 14వ తేదీనే జరుపుకోవాలని అంటున్నారు.

దీని ప్రకారం మకర సంక్రాంతి వేడుకలకు జనవరి 14వ తేదీగా నిర్ణయించారు. ఆరోజు మధ్యాహ్నం 3.13 గంటలకు సంక్రాంతి ముహూర్తం వస్తుంది. ఈ నేపథ్యంలో ఆ రోజే పండగ జరుపుకోవాలని,. అంటే జనవరి 15వ తేదీ కాదన్నది సుస్పష్టం. అయితే ఇప్పటికే మకరసంక్రాంతి 15గా నిర్ణయించారు. ప్రభుత్వం కూడా అదేరోజు సెలవుగా పరిగణించింది. మకర సంక్రాంతి వేళ.. సూర్యుడు దక్షిణాయణం ముగించుకుని.. ఉత్తరాయణం దిశగా ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్య భగవానుడి ప్రయాణ మార్పు ఆశ, కాంతి, సానుకూల శక్తిని తెస్తుందని అంతా ప్రగాఢంగా విశ్వసిస్తారు.ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు సూర్యుడిని పూజిస్తారు. పేదవారికి వస్త్రాలు దానం చేస్తారు. తమిళనాడులో పొంగల్‌గా ఈ పండగను జరుపుకుంటారు. ఇది అనేక రోజుల పంట పండగా వారు భావిస్తారు.అసోంలో మాఘ్ బిహుగా జరుపుకుంటారు.

# హనుమకొండ జిల్లాలో బాయర్

**– డ్రోగో డ్రోన్స్ వ్యవసాయ సేవల ప్రారంభం**

**తెలుగు వెలుగు-హనుమకొండ:**
హనుమకొండ జిల్లాలో బాయర్ సంస్థ డ్రోగో డ్రోన్స్‌తో కలిసి నిర్వహించిన ఆధునిక డ్రోన్ వ్యవసాయ సేవల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లా, ఎలుకతుర్తి మండలం, తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగుర్ల వెంకటేశ్వర్లు మరియు జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిరెడ్డి డ్రోన్ స్ప్రేయింగ్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్




సాంకేతికత వినియోగంతో రైతుల శ్రమ గణనీయంగా తగ్గడమే కాకుండా, సమయం ఆదా అవుతుందని,ఖచ్చితమైన స్ప్రేయింగ్ వల్ల పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజుకుమార్,ఏఈఓ లు పాల్గొని రైతులకు డ్రోన్ వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించారు. బాయర్ సంస్థ తరపున జిల్లా మేనేజర్ సతీశ్ డ్రోన్ సేవల విధానం మరియు కంపెనీ ఉత్పత్తులు కౌన్సిల్ యాక్టివ్, బికోటా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు మరియు 250 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాయర్ సంస్థ రైతులకు తక్కువ ధరలకే డ్రోన్ స్ప్రేయింగ్ సేవలను అందిస్తున్నందుకు వారు సంస్థను అభినందించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన సేవలు అందించడం వల్ల రైతులపై ఆర్థిక భారం తగ్గుతుందని,ఇలాంటి ఆధునిక సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగకరమని ఆయన ప్రశంసించారు.

# నియోజకవర్గ అభివృద్ధియే ఏకైక లక్ష్యం

» రూ. 7 కోట్ల పనులకు శంకుస్థాపన చేసుకున్నాం
» వారంలో మరో రూ. 11కోట్ల పనులకు శంకుస్థాపన
» మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 12**
నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నానని నా లక్ష్యం నెరవేరాలంటే నియోజకవర్గ ప్రజల సహకారం కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో 7 కోట్ల రూపాయలతో పలు కాలనీలలో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే స్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలిపి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఏర్పాటు చేసినట్లు అందుకు సంబందించి 25జనవరి 2025 రోజున ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. గత 15ఏళ్లుగా ఘనపూర్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజిలు, విద్యుత్, త్రాగు నీరు సమస్యల పరిష్కారానికి 50కోట్లతో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తే 29 సెప్టెంబర్ 2025 నాడు స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందని ఇంత పెద్ద మొత్తంలో రాష్ట్రంలోని ఏ మున్సిపాలిటీకి నిధులు ఇవ్వలేదని అన్నారు. అందులో భాగంగానే ఈ రోజు 7 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, మరో 11కోట్ల పనులకు వారం రోజుల్లో శంకుస్థాపన చేసుకుంటామని తెలిపారు. ఈ 11కోట్ల పనులలో లైబ్రరీ, మున్సిపాలిటీ కార్యాలయం, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ వంటి పనులు ఉన్నాయని వివరించారు. మున్సిపాలిటీకి మంజూరు అయిన 50కోట్ల పనులను సంవత్సరంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసి మరో 50కోట్లు మంజూరు తీసుకువస్తానని వెల్లడించారు. నియోజకవర్గానికి మరో 3,500 ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని అందులో మున్సిపాలిటీలోని 18వార్డులకు వార్డుకు 25చొప్పున మొత్తం 450ఇందిరమ్మ ఇళ్లను స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీకి మంజూరు చేస్తానని తెలిపారు. ప్రతీ క్షణం నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నాని అందుకు ప్రజల సహకారం కావాలని కోరారు. కొంత మంది చాలా మాటలు మాట్లాడుతున్నా రని కానీ పైసా పని చేయడం చేతకాదని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడడమే తప్ప అభివృద్ధి పనులు చేయరని ఆరోపించారు. పనులు, పదవులు, పథకాలు అమ్ముకున్న వారు మళ్ళీ ఓట్ల కోసం వస్తున్నారని అలాంటి వాళ్ళను నమ్మితే మనం ఆగం అవుతామని సూచించారు. మన మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే ప్రభుత్వ సహకారం కావాలని కావున మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డివో, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 58వ జాతీయ స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం

» ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి
» దేశవ్యాప్తంగా వచ్చిన జట్లతో కాజీపేట క్రీడాభిమానులతో కిటకిట





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 12**
కాజీపేట పట్టణంలోని రైల్వే స్టేడియంలో ఆదివారం సాయంత్రం 58వ జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి మంత్రులతో కలిసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఖోఖో జట్లతో కాజీపేట పట్టణం క్రీడాభిమానులతో ఉత్సాహంగా మారిందన్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి పోటీలకు కాజీపేట ఆతిథ్యం ఇవ్వడం స్థానిక ప్రజలకు గర్వకారణమని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఖోఖో స్పోర్ట్స్ వీఐపీ కార్డును కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలని, కాజీపేటలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలు జరగడం శుభపరిణామమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ జాతీయ స్థాయి ఖోఖో పోటీల నిర్వహణ బాధ్యతలను తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి ముందుండి నిర్వహించడం అభినందనీయమని మంత్రులు, క్రీడాభిమానులు ప్రశంసించారు. వరంగల్ జిల్లా ప్రజలందరూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, కాజీపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకురాళ్లు, క్రీడా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 12**
హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పై పెట్టుకున్న విశ్వాసాన్ని మరింత పటిష్టం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే పదవుల కోసం కాదు, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే సిద్ధాంతబద్ధమైన పార్టీ అని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ మరింత బలపడేలా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కాజీపేట బ్రిడ్జి, నాలా సమస్యల పరిష్కారం, వరద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి ఎన్నో కీలక పనులను విజయవంతంగా చేపట్టారని తెలిపారు. నాయిని రాజేందర్ రెడ్డి అవినీతి రహిత పాలనను అందిస్తూ, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని ప్రశంసించారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ ఎస్ నాయకులు రౌడీయిజం, అరాచక రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారు.



కాంగ్రెస్ పార్టీ అజెండా పూర్తిగా అభివృద్ధి, ప్రజా సంక్షేమమేనని స్పష్టం చేశారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి డివిజన్ పర్యటనను విజయవంతం చేసి, పార్టీ బలాన్ని మరింత పెంచాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా వారికి ఎంపీ డా. కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజకీయాల్లో ప్రజల సమస్యలపై నిలబడి పోరాడుతున్న నాయకురాలిగా వారి సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రబ్బానీ దర్గా ఉర్సు ఉత్సవాలు గంగా జమున సంస్కృతికి నిదర్శనం

» మంత్రి కొండా సురేఖ



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 12**
వరంగల్‌లోని మాషూక్ రబ్బానీ దర్గా ఉర్సు ఉత్సవాలు గంగా--జమున సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్నాయని అటవీ, పర్యావరణ,దేవాదాయ--ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఉర్సు ప్రాంతంలో రాత్రి నిర్వహించిన గంధం ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు.దర్గా వద్దకు చేరుకున్న మంత్రికి దర్గా పీఠాధిపతులు సయ్యద్ షా హైదర్ హిలాలోద్దిన్ ఖాద్రీ నవీద్ బాబా, సయ్యద్ షా ఉబేద్ బాబాలు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.ఆచారం ప్రకారం దట్టి కట్టి,చీరను బహూకరించారు. అనంతరం మంత్రి మాషూక్ రబ్బానీ దర్గాలో పుష్పాంజలి సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 470 ఏళ్ల చరిత్ర కలిగిన మాషూక్ రబ్బానీ దర్గా ఉర్సు ఉత్సవాలు తెలంగాణలో సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలున్నా ఈ దర్గాను దర్శిస్తే బాధల నుంచి విముక్తి లభిస్తుందన్న ప్రజల నమ్మకం బలంగా ఉందని తెలిపారు.ప్రతి ఏటా అట్టహాసంగా జరిగే ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని చెప్పారు.దర్గా పీఠాధిపతులు సయ్యద్ షా హైదర్ హిలాలోద్దిన్ ఖాద్రీ నవీద్ బాబా, సయ్యద్ షా ఉబేద్ బాబాల ఆధ్వర్యంలో ఉర్సు (సంధల్) ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల అభ్యున్నతికి, ముఖ్యంగా ముస్లిం సమాజ సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లక్షలాది రూపాయల నిధులతో దర్గా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. యావత్ తెలంగాణలోనే మాషూక్ రబ్బానీ దర్గాను మరింత వైభవంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెనుకబడిన ముస్లిం పేద వర్గాలకు చేరేలా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అమీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పురాతన సంప్రదాయం ప్రకారం ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనేవారిపై అల్లా కృప ఉంటుందని దర్గా పెద్దలు పేర్కొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరికి ‘ రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం’ ప్రధానం



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 12**
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరి గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలు గుర్తించి వారికి ‘ రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం’ ప్రధానం చేశారు. మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఈ అవార్డుకు ఎంపిక చేయగా ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. పలు సంస్థల వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకటరమణరావు, ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ స్టేట్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా మరియు డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ లు శాలువా కప్పి, సర్వోత్తమ సేవా పురస్కారం అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వాహకులు, ఈ కార్యక్రమంకు వచ్చిన ముఖ్య అతిథి కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ నాగార్జున రెడ్డిలు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా మండల యాదగిరి పత్రికా రంగంలో అందిస్తున్న నిస్వార్థ, సామాజిక సేవలు వెలకట్టలేనివన్నారు. వృత్తి పరంగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సమాజ శ్రేయస్సే లక్ష్యంగా 30 ఏళ్లుగా ఇలాంటి స్వార్థాన్ని ఆశించకుండా నిస్వార్థంగా సేవా దృక్పథన్నే పరమార్థంగా భావించి తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించి సమాజ సేవలో భాగస్వాములై ఆదర్శప్రాయంగా నిలుస్తున్నందుకు ఆయనను రాష్ట్రస్థాయి అవార్డుతో సత్కరించడం గర్వంగా ఉందన్నారు. మానవతా విలువలు పెంపొందించే దిశగా అహర్నిశలు కృషి చేయాలని నిరంతర సేవా తత్పరులుగా మారాలని ఆకాంక్షించారు. యాదగిరి ఇలాగే జర్నలిస్టుగా మరిన్ని ఏళ్లపాటు సేవలందించి ప్రజలు ప్రభుత్వం చే గుర్తింపు పొంది మరెన్నో అవార్డులు, రివార్డులు, సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు. పత్రికా రంగంలో పాతికేళ్లకు పైగా సేవ చేసే ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం జీవనోపాధి, ఆర్థిక సహాయం కల్పించాలని ఈ సందర్భంగా అతిథులు సూచనలు చేశారు.

# శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో.. ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు









**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 12**
హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో.. స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం స్వామి వివేకానంద స్ఫూర్తి నలు దిశల ప్రపంచవ్యాప్తంగా చాటేందుకు హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవాసమితి వరంగల్ కాశిబుగ్గలోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోచమ్మ మైదాన్, పాపయ్యపేట చేమాన్, ఎంజీఎం సర్కిల్, హనుమకొండ పబ్లిక్ గార్డెన్ స్వామి వివేకానంద అభ్యున్నత భావాలను, మానవతా విలువలను పాటల రూపంలో చిన్నారులు నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం కేఎల్ ఎన్ రెడ్డి కాలనీలోని శ్రీ రామకృష్ణ సేవాసమితి మఠం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, జాతీయతను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప తత్వవేత్తగా స్వామి వివేకానంద నిలిచారని, స్వామీజీ సందేశాలు విద్యార్థులు, యువత, సామాజిక కార్యకర్తలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన బోధనలు నైతిక విలువలు, దేశభక్తి, మానవసేవ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, శ్రీ రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు, సభ్యులు, వాలంటర్లు, ప్రజాతంత్ర ఆలోచన వేదిక ప్రోగ్రామర్ కన్వీనర్ పింగిలి అశోక్ రెడ్డి, ప్రముఖులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పర్యటనలో కెటిఆర్‌కు ఘన స్వాగతం

**తెలుగు వెలుగు మహబూబ్‌నగర్,జనవరి12**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనతో మహబూబ్ నగర్ గులాబీ వనంలా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కేసీఆర్ జిందాబాద్, కేటీఆర్ జిందాబాద్ నినాదాలతో పాలమూరు మారుమోగింది. షాద్‌నగర్‌లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం స్వీకరించిన కేటీఆర్.. పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు.అనంతరం మహబూబ్ నగర్ గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించారు. కాంగ్రెస్ అణివేతను ఎదుర్కొని పోరాడి ఎన్నికల్లో గెలిచినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు, ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బాలానగర్ మండలం పెద్దాయిపల్లి చౌరస్తాలో కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జడ్చర్ల గులాబీ దండు చూపించిన ప్రేమకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456